RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -149 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 19 మార్చి 2025

## రెండు వారాల్లో కౌంటర్ చేయాలి

**కృష్ణా నది ప్రాజెక్టులపై తెలంగాణ రిట్ పిటిషన్**

**కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు**



**న్యూఢిల్లీ,మార్చి18ఆంధ్ర ప్రగతి:** కృష్ణా నదీ ప్రాజెక్టుల అంశంపై తెలంగాణ రాష్ట్రం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఈరోజు విచారించింది. రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

## తొక్కిసలాట మృతులకు కనీసం నివాళి ఏదీ

**ప్రధాని మోడీపై విపక్షనేత రాహుల్ విసుర్లు**

**సభలో ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశమివ్వాలన్న రాహుల్ గాంధీ**



**న్యూఢిల్లీ,మార్చి18ఆంధ్ర ప్రగతి:** మహాకుంభమేళ విజయవంతం కావడంపై ప్రధాని మోదీ పార్లమెంటులో స్పందించినా... తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఆయన నివాళులర్పించ లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మంగళవారం లోక్ సభలో వెలుపల ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ..

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

**ఆదినుంచి దళితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ**

**దళితులను ముందువరసలో నిలిపింది కాంగ్రెస్ పార్టీయే**

**ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్,**మార్చి18ఆంధ్ర** ప్రగతి : ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది.

మిగతాది 2లో...



# ఢిల్లీకి పయనం

## మోదీ, బిల్ గేట్స్ లను కలవనున్న ఏపీ సీఎం

**అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభానికి మోదీని ఆహ్వానించనున్న చంద్రబాబు**

**గేట్స్ ఫౌండేషన్ తో ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం**



**న్యూఢిల్లీ,మార్చి18ఆంధ్ర ప్రగతి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ చేరుకున్నారు. ఎయిర్ పోర్టులో చంద్రబాబుకు టీడీపీ ఎంపీలు స్వాగతం పలకగా... పవన్ కు జనసేన ఎంపీలు స్వాగతం పలికారు. కాగా, సీఎం చంద్రబాబు రేపు ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ లతో సమావేశం కానున్నారు. పలువురు కేంద్రమంత్రులతోనూ భేటీ కానున్నారు. ఏపీ రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి రావాలంటూ ప్రధాని మోదీని రాష్ట్రానికి ఆహ్వానించనున్నారు.

మిగతా 2లో



## కుంభమేళా ఓ అద్భుత కార్యక్రమం

**లోక్‌సభలో ప్రధాని మోడీ అభినందనలు**




న్యూఢిల్లీ,**మార్చి18ఆంధ్ర ప్రగతి:**కుంభమేళా ద్వారా భారత వైభవాన్ని యావత్ ప్రపంచం వీక్షించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఅన్నారు. ఎంతో పరమపవిత్రంగా ఈ క్రతువు జరిగిన తీరు ప్రపంచాన్ని కూడా అబ్బురపరచిందని అన్నారు. మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లోక్‌సభలో కుంభమేళా గురించి ప్రస్తావించారు. ప్రయాగరాజ్‌లో కుంభమేళా విజయవంతంగా నిర్వహించడం సమిష్టి కృషికి అసలైన ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. కుంభమేళా విజయవంతం చేసేందుకు ఎందరో తమ వంతు పాత్ర పోషించారు. ఆ కర్మ యోగులందరికీ నా ధన్యవాదాలని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ఆలవాలమైన భారత సంస్కృతి కుంభమేళాలో ఆవిష్కృతమైందని ప్రధాని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న యుద్ధాల కారణంగా దేశాల మధ్య ఎడం పెరుగుతున్న నేపథ్యంలో భారత దేశం.. భిన్నత్వంలో ఏకత్వమే తన ప్రత్యేకత అనిమిగతాది 2లో...

## ఏపీ అసెంబ్లీలో ఫొటో షూట్

అసెంబ్లీలోఎమ్మెల్యేలందరూ గ్రూప్ ఫొటో దిగారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ఈ ఫొటోల్లో ఉన్నారు. ఈ ఫొటో షూట్ పై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు స్పందించారు. అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్యేలు అందరూ గ్రూప్ ఫొటో తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. ఇది ప్రజాస్వామ్య ప్రయాణానికి గుర్తుగా, రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అభివర్ణించారు.- మార్చి18ఆంధ్ర ప్రగతి



## నెలఖారుకు 300 సేవలు అందించాలన్న లక్ష్యం

**వాట్సాప్ గవర్నెన్స్‌పై చర్చలో మంత్రి లోకేశ్**

చేరువగా ప్రభుత్వ సేవలు

వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 200 సేవలు

త్వరలో వాట్సాప్ ద్వారా టిటిడి సేవలు

విజిబుల్ గవర్నెన్స్..

ఇన్విజిబుల్ గవర్నమెంట్

2లో



## విజయసాయి రెడ్డికి మరోసారి సీఐడీ నోటీసులు




కాకినాడ సీ పోర్ట్ వ్యవహారంలో కేసు

గత బుధవారం ఓసారి విజయసాయిని విచారించిన సీఐడీ అధికారులు

ఈ నెల 25న మరోసారి రావాలంటూ తాజాగా నోటీసులు

2లో

# రెండు వారాల్లో కౌంటర్ చేయాలి

(మొదటి పేజి తరువాయి)

పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఈరోజు విచారించింది. రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. కౌంటర్లు దాఖలైన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని కూడా ఆదేశించింది.కృష్ణా నది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.తెలంగాణ అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ నీటిని వాడుకుంటోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ మేరకు తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది.

# తొక్కిసలాట మృతులకు కనీసం నివాళి ఏదీ

(మొదటి పేజి తరువాయి)

ప్రయాగ్ రాజ్ వేదికగా నిర్వహించిన మహాకుంభమేళ విజయవంతం కావడంపై ఉత్తరప్రదేశ్ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారని చెప్పారు. కానీ ఈ ప్రయాగ్ రాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించారని... వారికి ప్రధాని మోదీ నివాళులర్పించలేదని చెప్పారు. కుంభమేళా అంటే.. చరిత్ర, సంస్కృతి, సంప్రదాయమని రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ వ్యాఖ్యల తో తాము పూర్తిగా ఏకభవీస్తామన్నారు. కానీ తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఘనంగా నివాళులు అర్పించక పోవడం పట్ల ఆయన తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే ఈ కుంభమేళ కారణంగా తమకు ఉపాధి లభిస్తోందని యువత ఆశించిదని చెప్పారు. కానీ వారి ఆశలపై నీళ్లు చల్లారన్నారు. అయితే మనది ప్రజాస్వామ్య దేశమని.. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నాయకుడికి సభలో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. కానీ తనకు సభలో మాట్లాడే అవకాశం మాత్రం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు దాదాపు 45 రోజుల పాటు- ప్రయాగ్ రాజ్‌లో మహాకుంభమేళ నిర్వహించారు. ఈ మహాకుంభమేళలో పవిత్ర స్నానమాచరించేందుకు దేశవిదేశాల నుంచి కోట్లాది మంది ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. అలా దాదాపు 60 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్ర స్నానమాచరించారు.ఈ నేపథ్యంలో పార్లమెంట్ బడ్జెట్ రెండో విడత సమావేశాలు ఇటీవల ప్రారంభమైనాయి. దీంతో మంగళవారం లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. మహాకుంభమేళ విజయవంతమైందన్నారు. అందుకు యూపీ ప్రజలతోపాటు ప్రభుత్వాన్ని ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఢిల్లీకి పయనం

(మొదటి పేజి తరువాయి)

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆయా పథకాల కింద ఏపీకి రావాల్సిన పెండింగ్ నిధుల జాబితాను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు అందజేయనున్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇంట శుభకార్యానికి కూడా హాజరుకానున్నారు. ముఖ్యంగా, బిల్ గేట్స్ తో చంద్రబాబు సమావేశంపై అందరి దృష్టి నెలకొంది. విద్య, వ్యవసాయం, ఆరోగ్యం వంటి కీలక రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది.

# విజయసాయి రెడ్డికి మరోసారి సీఐడీ నోటీసులు

అమరావతి మార్చి 18ఆంధ్ర ప్రగతి :

కాకినాడ సీ పోర్టు, సెజ్ కు సంబంధించి అక్రమంగా వాటాలను బదిలీ చేసుకున్నారన్న ఆరోపణలపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డిపై సీఐడీ విచారణ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే విజయసాయిని సీఐడీ అధికారులు ఓసారి ప్రశ్నించారు. తాజాగా ఆయనకు మరోసారి నోటీసులు పంపించారు. మార్చి 25న తమ ఎదుట విచారణకు హాజరు కావాలని మంగళగిరి సీఐడీ పోలీసులు ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. గత బుధవారం నాడు విజయసాయిరెడ్డిని బెజవాడ సీఐడీ కార్యాలయంలో దాదాపు 5 గంటల పాటు ప్రశ్నించారు. మరోసారి విచారణకు రావాల్సి ఉంటుందని ఆ సమయంలోనే విజయసాయికి సీఐడీ అధికారులు స్పష్టం చేశారు.

కాకినాడ సీ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధిపతి కేవీ రావు ఫిర్యాదుతో నమోదైన కేసులో విజయసాయి, మరో నలుగురు నిందితులుగా ఉన్నారు. ఇందులో విజయసాయి ఏ2గా ఉన్నారు.

# అసెంబ్లీ ఆవరణలో అరకు కాఫీ స్టాల్

## రుచి చూసిన స్పీకర్, సింఎం తదితరులు

అమరావతి మార్చి 18ఆంధ్ర ప్రగతి :



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో రెండు అరకు కాఫీ స్టాళ్లను ఏర్పాటు చేశారు. వీటిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి గుమ్మడి సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు. స్పీకర్ అయ్యన్న, డిప్యూటీ స్పీకర్ రఘురామ, పవన్‌కల్యాణ్‌కు చంద్రబాబు కాఫీ అందించారు. సీఎం సహా వారంతా కాఫీ రుచి చూశారు. శాసనమండలి ప్రాంగణంలో మరో కాఫీ స్టాల్‌ను ఛైర్మన్ మోషేను రాజు ప్రారంభించారు. కాఫీ రుచి బాగుందని వీరంతా కితాబునిచ్చారు. అరకు కాఫీని మరింత ఉధృతంగా ప్రమోట్ చేయాల్సి ఉందని వీరు అభిప్రాయపడ్డారు.

# వాల్మీకి, బోయలను ఎస్టీ ల్లో చేర్చండి.!

## -ప్రభుత్వ విప్ కాలవ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసిన ప్రజాప్రతినిధుల బృందం.

ఆంధ్ర ప్రగతి అమరావతి మార్చి 18:



రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన వాల్మీకి, బోయలను షెడ్యూల్ తెగల్లో చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వాల్మీకి సామాజికవర్గ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ల బృందం విన్నవించింది. భావితరాల భవిషత్ ను దృష్టిలో ఉంచుకొని కేంద్రానికి త్వరగా సానుకూల నివేదిక అందించాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు గుమ్మనురు జయరాం, పార్థసారథి, ఎమ్మెల్సీ బి టి నాయుడులు మంగళవారం అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబరులో ఆయనకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని వాల్మీకి, బోయలు సామాజికంగా, ఆర్థికంగా చాలా వెనుకపడ్డారని గుర్తు చేశారు. ఆరు దశాబ్దాలకు పైగా తమ న్యాయమైన సమస్యకు పరిష్కారం లభించలేదని తెలియచేశారు. ఎన్డీయే కూటమి బలపర్చుతున్న ప్రభుత్వమే కేంద్రంలోనూ అధికారంలో ఉన్నందున మీ మీదే సామాజికవర్గ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని చంద్రబాబుకు వివరించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే ఈ అంశంపై రాష్ట్ర శాసనసభ, శాసన మండలిలో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాల్మీకి బోయలను ఎస్టీ.లుగా గుర్తించాలని ఏకగ్రీవ తీర్మానాన్ని కేంద్రానికి పంపామని గుర్తు చేశారు. ప్రొఫెసర్ సత్యపాల్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని నియమించారని వివరించారు. సదరు కమిటీ సిఫార్సు మేరకు మీ ఆధ్వర్యంలో 2017లో కేంద్రానికి సానుకూల నివేదిక పంపిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నివేదికలో ప్రత్యేకంగా ఆరు అంశాలపై మాత్రం వివరణ కోరుతూ కేంద్ర జనగణన విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రాష్ట్రానికి లేఖ పంపారని పేర్కొన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం కావాలనే ఈ అంశాన్ని వివాదంలోకి లాగి విభజన రాజకీయాల చిచ్చు రేపిందని తెలిపారు. కేవలం రాయలసీమ ప్రాంతానికి చెందిన బోయ, వాల్మీకులనే ఎస్టీ జాబితాలో చేర్చాలని నివేదించడంతో ప్రాంతాల మధ్య గొడవలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూశారన్నారు.

ఆంధ్రకు పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో వాల్మీకి, బోయలను ఎస్టీలుగా గుర్తించారన్నారు. బంధుత్వాలు, ఆచారాలతో పాటు సామాజికంగా, ఆర్థికంగా ఒకే విధమైన ప్రమాణాలతో జీవిస్తున్న వారిని ఆ రాష్ట్రం ఎస్టీలుగా గుర్తించగా, మన రాష్ట్రంలో మాత్రం సమస్య పరిష్కారంకాలేదని తెలిపారు. గతంలో ఇలాంటి అనేక వివాదాలు తలెత్తినప్పటికి 2017లో ముఖ్యమంత్రి గా మీరు అందరికి న్యాయం జరగాలని లక్ష్యంతో ఎస్టీల్లో చేర్చాలనే రాష్ట్ర కేబినెట్ ద్వారా సిఫార్సు చేయించారని గుర్తు చేశారు. అదే అభిప్రాయానికి మన ప్రభుత్వం కట్టుబడిందనే విషయాన్ని గుర్తుచేస్తూ మరో సారి పునరుద్ధరణ నివేదిక కేంద్రానికి పంపాలని అభ్యర్థించారు. రాష్ట్రంలోని వాల్మీకి, బోయలు మీపై పెట్టుకొన్న నమ్మకాన్ని, విశ్వాసానికి సానుకూల స్పందన ఆశిస్తున్నామని విజ్ఞప్తి చేశారు. కేంద్రం కోరిన ఆరు అంశాలపై త్వరగా సమగ్ర సానుకూల నివేదిక పంపాలని కోరారు. అలాగే ప్రస్తుతం కేంద్రంలో కూటమి ప్రభుత్వంలో మీకున్న పలుకుబడితో తమ సమస్య త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

(మొదటి పేజి తరువాయి)

దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ- వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' స్వాతంత్య్రం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఎకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిపార్సుతో పాటు-ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టు-కుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటు-ందని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మంద క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..' 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80-90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారని అన్నారు.

# కుంభమేళా ఓ అద్భుత కార్యక్రమం

(మొదటి పేజి తరువాయి)

కుంభమేళాతో గొప్పగా చాటుకుందని పేర్కొన్నారు. మహా కుంభమేళాలో యువతరం పెద్ద ఎత్తున పాల్గొనడంపై కూడా ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. సంప్రదాయాలను ఆధ్యాత్మికతను యువత సగర్వంగా అందిపుచ్చుకున్నదని వ్యాఖ్యానించారు.కుంభమేళాలో భారత వైభవాన్ని యావత్ ప్రపంచం చూసింది. ఈ మహాసంరంభంలో యావత్ దేశం ఉత్సాహంగా పాల్గొంది. భవిష్యత్తు తరాలకు ఈ సంరంభం స్ఫూర్తిగా నిలుస్తుంది. భారత్ శక్తి సామర్థ్యాలను ప్రశ్నించే వారికి కుంభమేళా విజయం తగిన జవాబు ఇచ్చింది. 144 ఏళ్లకోసారి వచ్చే మహాకుంభమేళా 45 రోజుల పాటు యావత్ ప్రపంచం ఆశ్చర్య పోయే రీతిలో జరిగిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26తో ముగిసిన ఈ మహా సంరంభంలో ఏకంగా 66 కోట్ల మంది పాల్గొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమంలో పవిత్రస్నానం ఆచరించి ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. ఇక ఫిబ్రవరి 5న ప్రధాని మోదీ కూడా స్వయంగా గంగా, యమున, సరస్వతీ నదుల సమాగమమైన త్రివేణీ సంగమంలో పుణ్య స్నానం చేశారు. గంగా నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంభమేళాలో అక్కడక్కడా కొన్ని అపశృతులు చోటు-చేసుకున్నాయి. జనవరి 29న మౌని అమావాస్య సందర్భంగా తొక్కిసలాట జరిగింది. ఈ ప్రమాదంలో 30 మంది మరణించినట్టు యూపీ ప్రభుత్వం పేర్కొంది.

# నెలఖారుకు 300 సేవలు అందించాలన్న లక్ష్యం



అమరావతి మార్చి 18ఆంధ్ర ప్రగతి :

పాదయాత్రతో ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యల్నిపూర్తిగా అర్థం చేసుకున్నానని ఎపి మంత్రి నారా లోకేష్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పౌరసేవలను ఈ సేవగా మార్చి..ప్రజల వద్దకు పాలన తీసుకెళ్లారని అన్నారు. ప్రభుత్వం నుంచి సేవలు అందుకోవాలంటే.. చేతులు కట్టుకుని నిల్చున్న పరిస్థితి ప్రజలదని, అందుకే సులభతరంగా పౌరసేవలు అందాలని నిర్ణయించామని చెప్పారు. సులువుగా సర్టిఫికేట్లు జారీ చేసేలా వాట్సప్ గవర్నెనెన్స్ తెచ్చామని, 200 పౌర సేవలు వాట్సప్ ద్వారా అందించగలుగుతున్నామని తెలియజేశారు. ఈ నెలాఖరుకు 300 పౌరసేవలను అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నామని నారా లోకేష్ పేర్కొన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌పై శానససభలో

లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పటేల్ పట్వారీ వ్యవస్థను రూపుమాపి ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు తీసుకెళ్లారని.. చంద్రబాబు పౌరసేవలను ఈసేవగా మార్చి ప్రజల వద్దకు పాలన తీసుకెళ్లారని తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పూర్తిగా అర్థం చేసుకున్నామన్నారు. ప్రభుత్వం నుంచి సేవలు అందుకోవాలంటే చేతులు కట్టుకుని నిల్చున్న పరిస్థితి ప్రజలదన్నారు. అందుకే సులభతరంగా పౌరసేవలు అందాలని సంకల్పించు కున్నామని చెప్పారు. మంగళగిరిలో ఓ ఎంపీపీ కుల ధృవీకరణ పత్రం అడిగితే గత ప్రభుత్వ హయాంలో వేధించారని.. అప్పుడే ప్రజలకు అత్యంత సులువుగా సర్టిఫికెట్లు జారీ చేసేలా వాట్సప్ గవర్నెనెన్సు తెచ్చామన్నారు. విజిబుల్ గవర్నెన్సు ఇన్విజిబుల్ గవర్నమెంట్ అనే అంశాన్ని బలంగా నమ్ముతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి పౌరులకు అందించిన లావాదేవీలు కోటీ యాభై లక్షల మేర జరిగితే అందులో వాట్సప్ గవర్నెన్సు సేవలే 51 లక్షల వరకూ ఉన్నాయన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం అంతా డేటా లేక్ ద్వారా సమన్వయపరిచి సేవలు అందిస్తున్నామని తెలిపారు.కేవలం పది సెకన్లలోనే పౌరులకు సేవలు అందించాలన్నది తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. అలాగే పౌరులకు సంబంధించిన సమాచారం కూడా పూర్తి భద్రంగా ఉంటుందన్నారు. సైబర్ సెక్యూరిటీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేది లేదని తేల్చిచెప్పారు. వ్యక్తిగత డేటాను ఎక్కడా ఎవరితోనూ పంచుకోవటం లేదన్నారు. పూర్తిగా ఎన్‌క్రిప్టెడ్ డేటా మాత్రమే నేరుగా వినియోగదారుకు వెళ్తుందన్నారు.ఈ పౌరసేవల కోసం మళ్లీ ప్రత్యేకంగా మరో యాప్ కాకుండా అందరూ వినియోగించే వాట్సప్‌నే దీని కోసం వాడుకోవాలని భావించామన్నారు. బటన్ నొక్కితే అన్ని సేవలు అందుబాటులో వచ్చిన ప్రస్తుత తరుణంలో ప్రభుత్వ సేవలు కూడా అందదుబాటులోకి రావాలని సంకల్పించామని అన్నారు. ప్రస్తుతం 200 పౌర సేవలు వాట్సప్ ద్వారా అందించగలుగుతున్నామని అన్నారు. మన మిత్ర పేరిట ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందిస్తున్నామన్నారు. ఆర్టీఫీషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వాయిస్ ద్వారా కూడా సేవలు అందించాలని భావిస్తున్నామని చెప్పారు. రెవెన్యూ సర్టిఫికెట్లు, ఆస్తి పన్నులను చెల్లించేలా వాట్సప్ గవర్నెన్సు సేవలు ఉంటాయన్నారు. ఈ నెలాఖరుకు 300 పౌరసేవలను అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రతీ ఆరు నెలలకు ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఎందుకు తిరగాలనే ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అని స్పష్టం చేశారు. దీనికోసం కొన్ని చట్టాలను కూడా సవరించాలని భావిస్తున్నామన్నారు. క్యూఆర్ కోడ్ సాయంతో ఈ ధృవీకరణ పత్రాలను జారీ చేయబోతున్నామని వెల్లడించారు. ఏఐ ఛాట్ బోట్ ద్వారానూ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా భాషపై చర్చ జరుగుతోందని.. ఏపీలో చాలా భాషలు మాట్లాడే వ్యక్తులు ఉన్నారన్నారు. వారందరికీ వాట్సప్ గవర్నెన్సు సేవలు ఆయా భాషల్లోనే అందుతాయని తెలిపారు. ప్రస్తుతం 73 దేవాదాయశాఖకు చెందిన సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. త్వరలోనే టీటీడీ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కొత్త కరెంటు కనెక్షన్ కావాలన్నా ఇప్పుడు వాట్సప్ ద్వారా అందుకోవచ్చన్నారు. 19 రెవెన్యూ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. ప్రజలు తమ ఇబ్బందులకు సంబంధించిన ఫిర్యాదులు కూడా దీని ద్వారా నమోదు చేయొచ్చన్నారు. 51 లక్షల లావాదేవీలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఇప్పటి వరకూ జరిగాయని.. విద్యాశాఖ నుంచి హాల్ టికెట్ల జారీ కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల హాల్ టికెట్లు నేరుగా వాళ్ల ఫోన్‌కే వచ్చేస్తున్నాయని.. ఇదో సక్సెస్ స్టోరీ అని చెప్పుకొచ్చారు. విద్యార్థుల పరీక్షా ఫలితాలు కూడా వాట్సప్ ద్వారా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఆధార్ ఎనేబుల్డ్ ఓటీపీ మాత్రమే జారీ అవుతుందన్నారు. ఐటీ చట్టం ప్రకారం వాట్సప్ గవర్నెన్సు ద్వారా జారీ అయ్యే పత్రాలకు పూర్తి చట్టబద్ధత ఉందన్నారు. సాంకేతికత విషయంలో పొరుగు రాష్ట్రాలు కూడా పోటీ- పడుతున్నాయని తెలిపారు. వాట్సప్ గవర్నెన్సు సేవలను ఏపీ ప్రారంభించగానే అటు- మహారాష్ట్ర కూడా నెల తర్వాత దీన్ని మొదలు పెట్టిందన్నారు. గ్రామవార్డు సచివాలయాలు తీసుకువచ్చాక గత ప్రభుత్వం మీసేవా కేంద్రాల నుంచి కొన్ని సేవలను తొలగించిందన్నారు. ఇప్పుడు వాట్సప్ గవర్నెన్సు వచ్చినంత మాత్రాన మీసేవా కేంద్రాల నుంచి సేవలను తొలగించబోమని స్పష్టం చేశారు.

## ఈవియం గోడౌన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 18:**
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పర్యవేక్షించారు. మంగళవారం టేక్కే మార్కెట్ యార్డ్ లోని ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు.ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్లకు వేసిన సీళ్లను, ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈవీఎంల గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, నంద్యాల తాసీల్దార్ ప్రియదర్శిని, ఎన్నికల విభాగపు తాసిల్దార్ జయప్రసాద్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులైన కాంగ్రెస్ తరపున సయ్యద్ రియాజ్ బాషా, వైయస్సార్సీపి తరపున సాయిరాం రెడ్డి, టిడిపి తరపున శివరామిరెడ్డి, బిజెపి తరపున కసెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ ను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 18:** నిరుపేదల ఆకలి తీర్చి పేద ప్రజలకు అండగా వుండే అన్నా క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల సముదాయంలో నున్న అన్నా క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఆహార పదార్థాలు ఇస్తున్నారా లేదా, ఉదయం అల్పాహారానికి ఎంత మంది వస్తున్నారు, మధ్యాహ్నా, రాత్రి భోజనాలకు ఎంతమంది పేదలు వస్తున్నారన్న విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్లలో రోజువారీగా నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలను ఇవ్వాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. అన్నా క్యాంటీన్ పరిసర ప్రాంతాలను కలెక్టర్ పరిశీలిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఒక్కొక్కరి నుంచి పూటకు ఐదు రూపాయలు చొప్పున నామమాత్రపు ధరను వసూలు చేసి ఆహార పదార్థాలను ఇస్తున్నామని సిబ్బంది కలెక్టర్ కు నివేదించారు.

## భగవద్గీత ప్రపంచ సాహిత్యంలో సాటిలేని గ్రంథం.

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**-మల్లాపురం నందు ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.**



**ఆంధ్ర ప్రగతి గూడూరు మార్చి 18:**
ప్రపంచ సాహిత్యంలో సాటిలేని గ్రంథం భగవద్గీత అని, శోకమయమైన జీవునికి శాశ్వతమైన ఉపశమనం కలిగిస్తుందని, కులమతాలకతీతంగా భగవద్గీతను అధ్యయనం చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గూడూరు మండలం, మల్లాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించేశారు. తదనంతరం ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. తదనంతరం స్థానిక భజన మండలిచే భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యం.భాగ్యమ్మ, యం.రాఘవేంద్రా రెడ్డి, బి.సోమేశ్వర రెడ్డి, అర్చకులు నంబి చెన్నకేశవులు, తిమ్మప్ప , భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ దోపిడీ వల్లనే రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు.

### జగన్, కేసీఆర్ లు ఆర్థిక నేరగాళ్లు.

**-సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు మార్చి 18:**
జగన్ దోపిడీ వల్లనే ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి కుంటుపడుతోందని, సీఎం చంద్రబాబు చాక చక్యంతో, ఆయన అనుభవంతో ఆర్థిక కష్టాల నుంచి అతి కష్టంగా బయటపడుతున్నాడని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి నివాసంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను భాధితులు కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన గంధం మహేశ్వరీ కి రూ. 1,06,874 లక్షలు, బండి ఆత్మకూరు మండలం ఏ. కోడూరు గ్రామానికి చెందిన దూదేకుల రఫీక్ కు రూ. 1,24,076 లక్షల చెక్కులను బాధితులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా, బహిరంగంగా తెలంగాణ ఆర్థిక కష్టాలకు 10 ఏళ్ల కేసీఆర్ పాలనలోని దోపిడే కారణం అని ప్రకటించారని, ఇది ముమ్మాటికీ నిజం అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా జగన్ పాలనలో పంచభూతాలను వదలకుండా దోపిడీ చేశారని, ఆయన చేసిన అప్పులు, వాటికీ వడ్డీ చెల్లించలేక, అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముందుకు తీసుకెళ్లలేక సీఎం చంద్రబాబు అనేక ఇబ్బందులు పడుతున్నారని బైరెడ్డి వివరించారు. జగన్, కేసీఆర్ లు తోడు దొంగలు, ఆర్థిక నేరగాళ్లు అని, రెండు తెలుగు రాష్ట్రాల ఆర్థిక సంక్షోబానికి వీరిద్దరు కారణం అని బైరెడ్డి సంభోదించారు.

## ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించండి.

**-ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె ప్రసాద్. -ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 18:
నంద్యాల విద్యుత్ కార్యాలయం దగ్గర విద్యుత్ మీటర్ డీలర్స్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది.ధర్నా అనంతరం విద్యుత్ స్మార్ట్ మీటర్లు వస్తున్న తరుణంలో మేము ఉపాధి కోల్పోతాము కాబట్టి తిరుపతి డి ఎం డి నుంచి వచ్చిన జీవో ప్రకారం తమను విద్యుత్ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించి తమ కుటుంబాలను ఆదుకోవాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని విద్యుత్ డిఈ శ్రీనివాసులు కు ఇవ్వడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మాకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి పని భద్రత కల్పించాలి అని అన్నారు
ఈ కార్యక్రమం లో.విద్యుత్ రీడర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, ఉమ్మడి జిల్లా కార్యదర్శి డి దస్తగిరి, కోయిలకుంట్ల మీటర్ మీటర్స్ రీడర్ సబ్ డివిజన్ అధ్యక్షుడు పటాన్ ఖాజా హుస్సేన్, బాబు సాహెబ్, ఎం రవికుమార్ ,నాగ శేషు, మహేష్ ,వెంకట నవీన్, ప్రసాద్ ,లింగన్న దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రం వద్ద నోటీసు బోర్డు లేకపోవడంతో

# అవస్థలు పడ్డ విద్యార్థిని విద్యార్థులు..!

**-పరీక్ష కేంద్రం వద్ద ప్రైవేట్ కాలేజీల ప్రచార పర్వం.. -చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు.**





**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూర్ మార్చి 18:**
బండి ఆత్మకూరు మండలంలో సోమవారం జరిగిన పది పరీక్షల్లో ఉదయం విద్యార్థిని విద్యార్థుల్లో టెన్షన్ టెన్షన్ గా కొనసాగింది. మండలంలోని బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ హై స్కూల్, ఏపీ మోడల్ స్కూల్, సంత జూటూరు జిల్లా పరిషత్ హై స్కూల్ మూడు సెంటర్లలో 534 మంది విద్యార్థిని విద్యార్థులు 10 పరీక్షలు రాస్తున్నారు. సోమవారం జరిగిన తెలుగు పరీక్షకు 523 మంది హాజరు కాగా మూడు సెంటర్లలో 11 మంది గైరాజరయ్యారు.
మండలంలో మొదటిరోజు జరిగిన పది పరీక్షల్లో విద్యార్థినీ విద్యార్థులకు తల్లిదండ్రులకు టెన్షన్ టెన్షన్ వాతావరణం నెలకొంది. బండి ఆత్మకూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 198 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. గంట ముందుగానే కేంద్రానికి రావాలని వివరాలు చూసుకొని రూములకు వెళ్లి కూర్చోవాలని అధికారులు చెప్పిన నియమ నిబంధనల ప్రకారం గంట ముందుగా వెళ్లిన అక్కడ నోటీస్ బోర్డు లేకపోవడంతో ఎవరికి ఏ రూమ్ కేటాయించారో తెలియక ఆందోళనకు గురయ్యారు. పిల్లలతోపాటు తల్లిదండ్రులు కూడా ఆందోళన చెంది నోటీస్ బోర్డ్ లేని విషయాన్ని విద్యాశాఖ అధికారులకు తెలియజేస్తే హుటాహుటిన పరీక్ష కేంద్రానికి వచ్చి తాత్కాలికంగా నోటీసు బోర్డులను ఏర్పాటు చేశారు. నోటీస్ బోర్డ్ కింద పిల్లలకు కనపడే విధంగా ఏర్పాటు చేయాల్సింది ఉండగా ఎత్తులో నోటీస్ బోర్డ్ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించాల్సిన విద్యాశాఖ విద్యార్థుల పట్ల ఇంత నిర్లక్ష్యం ఏమిటని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**-పరీక్ష కేంద్రాల వద్ద పిల్లలతో ప్రైవేట్ కాలేజీల ప్రచారహోరు..!**

మొదటిరోజు ఎంతో ఆనందంగా పరీక్ష ముగించుకొని బయటికి వస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రైవేట్ కాలేజీల ప్రచార హోరు కాస్త అసహనానికి గురిచేసింది. నంద్యాల పట్టణానికి చెందిన రావుస్, న్యూక్లియర్, మరి కొన్ని కాలేజీలకు చెందిన కళాశాల సిబ్బంది పాంప్లెట్స్ ఇబ్బడి ముబ్బడిగా పిల్లలు తీసుకోకపోయినా బలవంతంగా



వారి చేతుల్లో పెడుతూ మా కాలేజీ కి రండి మా కాలేజీకి రండి అంటూ ప్రచారం చేశారు. మరి ముఖ్యంగా మధ్యాహ్నం పాఠశాలకు వచ్చిన చిన్నపిల్లలతో డబ్బులు ఇచ్చి పాంప్లెట్స్ పంపిణీ చేయడం బాధాకరం. 144 సెక్షన్ అమల్లో ఉన్న పరీక్ష కేంద్రం వద్ద మొదటి రోజే వారి ప్రచారాన్ని ఓరెత్తించడం అధికారులు చూస్తూ ఉండడం పై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పరీక్ష కేంద్రాల వద్ద ఇలాంటి తప్పిదాలు జరగకుండా సంబంధిత అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకొని విద్యార్థిని విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునేటట్లు చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## దళిత వాడల అభివృద్ధిని విస్మరించిన కూటమి ప్రభుత్వం



**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు మార్చి 18**: పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్య యాత్ర ఆరవ రోజు ఎస్పీజీ పాలెం ఏబీఎన్ పాలెం లో జరిగిందని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, శాఖ కార్యదర్శి డి రామ్ నాయక్ లు అన్నారు. ఆ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వారి ద్వారా తెలుసుకుంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ప్రధాన ఉద్దేశమని ఎస్ పి జి పాలెం, ఏబీఎం పాలెం ప్రాంతాలలో కాలువలను సరిగా శుభ్రం చేయడం లేదని, పందులు కుక్కలు ఇతర చిన్న చిన్న ప్రాణులు చనిపోతున్న వాటిని కాల్వలో పడేయడం వల్ల అక్కడే నిలిచి చాలా దుర్గంధం వెదజల్లుతున్నదని, వాటిపైన నిలబడిన దోమలు ఇళ్లలోకి చేరి రోగాలు వచ్చేలాగా ఉన్నాయని అధికారులు పట్టించుకోవడం లేదని, ఆ సమయంలో ప్రభుత్వం ఆదుకోవడంలో చాలా నిర్లక్ష్యంగా ఉన్న సందర్భాలు ఉన్నాయని, ప్రజా ప్రతినిధులు ఎవరు కన్నెత్తి చూడడం లేదని ఎన్నికల సమయంలో గుర్తు వస్తాము తర్వాత పూర్తిగా మమ్మల్ని మర్చిపోయి మా జీవితాలతో చెలగాటమాడుతున్నారని, దోమలపై దండయాత్ర అంటూనే మూడు నెలల క్రితం ఫాగింగ్ చేయడం జరిగిందని కానీ ఇంతవరకు ఒక్కసారి కూడా చేయలేదని విన్నవించారని అన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలందరికీ ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి నెలకు 1500 ఇస్తామన్న హామీని, ఉచిత బస్సు ప్రయాణ హామీని నెరవేర్చాలని ఇంట్లో ఎంతమంది చిన్నపిల్లలు ఉంటే వారందరికీ తల్లికి వందనం అమలు చేయాలని, ఒక సంవత్సరం అందర్నీ మభ్యపెట్టే ప్రయత్నం చేశారని అన్నారు. ఎండాకాలం లో ఇంట్లో ఫ్యాన్ వేసుకోవాలంటే కరెంటు చార్జీలు పెరగడం వలన భయాందోళనకు గురవుతున్నామని, గతంలో 200/- వస్తే 500/- రూపాయలు బిల్లు వచ్చేలా పెరగడం వలన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక పోయిందని అన్నారు.ప్రజల్లో తిరుగుబాటు సంవత్సరం కాకముందే మొదలైందని కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పుడు నెరవేరుస్తాం అప్పుడు నెరవేరుస్తామని కాలం వెళ్లబుచ్చుతుందని, ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజల తిరుగుబాటుతో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు వీరన్న, శాఖ సభ్యులు చిన్న అంబయ్య, సామేలు, కాలనీ ప్రజలు భాస్కర్, నాగన్న, ప్రభాకర్, నారాయణ, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగును ద్వితీయ భాషగా తప్పనిసరి చేయాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 18:
నంద్యాలలోని ఇంటర్మీడియట్ స్పాట్ క్యాంప్ కార్యాలయంలో క్యాంపు అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇంటర్మీడియట్ విద్య సంస్కరణలో భాగంగా తప్పనిసరిగా చదవాల్సిన ద్వితీయ భాష తెలుగును ఐచ్ఛిక సబ్జెక్టుగా మార్చేందుకు చేస్తున్న సంస్కరణల వలన భవిష్యత్తులో తెలుగు భాష మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. భాష సాహిత్యం, జాతి వ్యక్తిత్వాన్ని పెంపొందిస్తాయి, సమాజాన్ని సంస్కరిస్తాయి, విచక్షణా జ్ఞానాన్ని పెంపొందిస్తాయి, మెరుగైన సమాజం నిర్మించాలంటే మాతృభాషనే తోడ్పుతుంది. అలాంటి ఉన్నత విలువలు గల మాతృభాష నేడు బోధనా భాష నుంచి వైదొలిగే ప్రమాదం ఉన్నది. ఉన్నత విద్యలో భాషల అధ్యయనం కనుమరుగు అయినా మనం ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. కావున విజ్ఞులు సాహిత్య అభిమానులు ,కళాకారులు, తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు అందరూ తెలుగు భాష సంరక్షణకు నేడు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. మనము చూపే చిన్న నిర్లక్ష్యమే మన మాతృభాష మన కళ్ళముందే కనుమరుగు కావడం ఖాయం. కాబట్టి ఇంటర్మీడియట్ బోర్డు వారు తెలుగు భాషను ఐచ్ఛికం చేయడం అంటే తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని దెబ్బ కొట్టడమే. తెలుగు భాషను కాపాడవలసినదిగా సవినయంగా తెలుగు అధ్యాపకులు అందరూ కోరుకుంటున్నారు.

# ఉపాధి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

## -ఎస్సీ కాలనీలో మురికి కాలువలు నిర్మించాలి.

ఆంధ్ర ప్రగతి నుండి ఎలా మార్చి 18:
ప్రజా చైతన్య యాత్రలో భాగంగా నంద్యాల మండలం కానాల గ్రామంలో సోమవారం ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులతో తో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్ మండల నాయకులు యూసుఫ్ లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలో భాగంగా కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో ఉపాధి నిధులను తగ్గించడం జరిగిందని వారు ఆరోపించారు. వేసవి కాలంలో ఇస్తున్న సమ్మర్ అలవెన్స్ ను రద్దు చేయడం, గడ్డపార, మంచినీటికి, గంపకిస్తున్న వేతనాలను ఇవ్వకుండా నిలిపివేశారని, పనుల దగ్గర ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడం మూలంగా ఉపాధి కూలీలు వడదెబ్బకు మృత్యువాత పడుతున్నారని వారు ఆరోపించారు, పనిచేస్తున్న ఉపాధి కూలీలకు గడ్డపార ,గంప ,సలిక పనిముట్లు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. పనిచేసిన ఉపాధి కూలీలకు వారం రోజుల్లో వేతనాలు



చెల్లించాలని చట్టంలో ఉన్న నెలల తరబడి వేతనాలు చెల్లించకుండా ఉపాధి కూలీలను కడుపులు మారుస్తున్నారని వారు ఆరోపించారు, ఉపాధి పనుల దగ్గర గాయాలైన వారికి ప్రాథమిక చికిత్స కోసం గతంలో మెడికల్ కిట్టు ఇచ్చే వారిని నేడు ఇవ్వకుండా రద్దు చేశారని వారు ఆరోపించారు, వ్యవసాయ రంగంలో పని దినాలు తగ్గిపోయి వలసలు వెళు తున్నారని వలసలు నివారించేందుకు ఉపాధి హామీ చట్టం ద్వారా వంద రోజుల నుండి 200 రోజులకు పని దినాలు పెంచాలని, రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యవసర సరుకుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, గ్యాస్ ధరలు పెరిగాయని వాటికి అనుగుణంగా ఉపాధి కూలీల వేతనాలను రోజుకు 500 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, ఉపాధి మేటులకు పారితోషికం ఐదు రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు, సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12వ తేదీన విజయవాడలో మహాధర్నను జయప్రదం చేసేందుకు ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, అలాగే కానాల గ్రామంలో ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్డు వేశారు. కానీ సైడ్ కాలువ లేక మురుగునీరు రోడ్డుపైనే ప్రవహిస్తుందని వెంటనే సైడ్ కాలువలు నిర్మించాలని అలాగే వాటర్ ట్యాంకులు శుభ్రం చేయాలని స్కూల్ దగ్గర స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి.


## -ఎంపీడీవో మహమ్మద్ దౌల

ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 18:
మహానంది మండలం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఆధార్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో మహమ్మద్ దౌల మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల19,20, మహానంది 21 బుక్కాపురం ,తిమ్మాపురం 22, గాజుల పల్లె 25,26,27,28 తేదీలలో గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఆధార్ స్పెషల్ డ్రైవ్ క్యాంప్ నిర్వహిస్తారన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలనుండి 6 సంవత్సరాల లోపు చిన్న పిల్లల కొత్త ఆధార్ నమోదు చేసుకోవాలన్నారు. 2011 నుండి 2016 వరకు మంజూరు చేసిన ఆధార్ కార్డులకు ఎలాంటి ఆధారాలు లేకుండానే ఆధార్ కార్డులు మంజూరు చేశారని అన్నారు. ఈ కారణంగా ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవాలని, లేని పక్షంలో ఆధార్ కార్డులు రద్దు అవుతాన్నారు. 8 రోజులపాటు అంగన్వాడి కేంద్రాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 14 వ వార్డు సరస్వతి నగర్ వార్డు పర్యటన నిర్వహించిన ఎన్ ఎండి ఫిరోజ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ మార్చి 18:**
నంద్యాల పట్టణంలోని 14 వ వార్డు సరస్వతి నగర్ లో వార్డు పర్యటన నిర్వహించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అనంతరం వార్డు మొత్తం పర్యటించి ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా



ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి పాలకుల నిర్లక్ష్యం వల్ల నంద్యాల సర్వ నాశనం అయిందని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా అభివృద్ధి పనులు లేకపోవడంతో నంద్యాల అభివృద్ధి కుంటుపడిందని ఎక్కడ చూసిన రోడ్ల సమస్య , కాలువల సమస్య , నీటి సమస్య , కరెంటు సమస్యల లాంటివి ఎక్కువగా ఉన్నాయన్నారు. మమ్మల్ని నమ్మి టిడిపి పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి అధికారాన్ని అప్పజెప్పిన ప్రజలకు కచ్చితంగా వారి సమస్యల పరిష్కరిస్తామని త్వరలోనే రోడ్లు , డ్రైనేజీలు, నీటి సమస్య కచ్చితంగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణే లక్ష్యంగా విశృతంగా విజువల్ పోలీసింగ్..!

## -చట్ట వృతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు కొనసాగుతున్న డ్రోన్ కెమెరాలతో నిఘా.

## -ప్రస్తుతం జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మార్చి 18:**
నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో విశృతంగా తనిఖీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పండుగలు ,సభలు, సమావేశాలు ,ర్యాలీలు, పరీక్షలు మరియు నేరాలు ఎక్కువ జరిగే ప్రదేశాలు, పట్టణ శివారు ప్రాంతాలలో ఇలా సందర్భం ఏదైనా నేర నియంత్రణే లక్ష్యంగా అసాంఘిక చట్ట వృతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రతి సబ్ డివిజన్ నందు ఉన్నతాధికారుల ఆదేశాల అనుగుణంగా డ్రోన్ కెమెరాలను వినియోగించడం జరుగుతుంది.
రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ మద్యం , పిడిఎస్ రైస్ , గంజాయి మొదలగు వాటిని అక్రమ రవాణాకు



అడ్డుకట్ట వేసేందుకు విసిబుల్ పోలీసులు నిర్వహించడం జరుగుతుంది. పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సైబర్ క్రైమ్ ,రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్ వాడకం వల్ల జరిగే నష్టాలు ,మహిళలపై జరిగే



నేరాలు మొదలగు వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లాలో నేరనియంతరణ శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా విసిబుల్ పోలింగ్ తనిఖీలు ఆయా గ్రామాలలో పోలీసు అధికారులు వారి సిబ్బందిచే వారి సిబ్బందిచే ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.

# టి డ్కో గృహాల లో సమస్యలను పరిష్కరించి లబ్ధిదారులకు పంపిణీ చేయాలి




ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 18:
టిడ్కో గృహాలను అర్హులైన పేదలందరికీ, లబ్ధిదారులకు పంచకపోతే సిపిఎం గా భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం అవసరమైతే ప్రజలను సమీకరించి ఆక్రమించుకుని పంపిణీ చేస్తాం ప్రభుత్వాన్ని హెచ్చరించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి
నంద్యాల పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్య యాత్ర చివరి రోజు పాదయాత్రలో నందమూరి నగర్, వైయస్సార్ నగర్ ప్రాంతాలలోని విధుల్లో, ఎస్సార్ బీసీ టిడ్కో గృహాలను పరిశీలిస్తూ పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు, సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహ, కే మహమ్మద్ గౌస్, వెంకట లింగం, పట్టణ కమిటీ సభ్యులు మౌలాలి, వీరితో పాటు సిపిఎం కార్యకర్తలు సుబ్బారావు, బుజ్జి ఆంజనేయులు, రానా, షఫీ,హరి, శ్రీనివాసులు, లతోపాటు మరో 30 మంది పాల్గొనడం జరిగింది. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. ప్రభాకర రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు లు మాట్లాడుతూ నంద్యాల పట్టణం లోని టిడ్కో గృహాలు కు దాదాపుగా 13 వేల మందికి పైగా అప్లై చేసుకున్నారని గత టిడిపి ప్రభుత్వ హాయం నుండి వైసీపీ ప్రభుత్వ హయాంలో కొంతమంది ఎనిమిది వేల మందికి పైగా లబ్ధిదారులు అర్హత కలిగిన వారికి ఇచ్చారని, అయితే మిగిలిన 5వేలకు పైగా గృహాలు ఖాళీగా ఉన్నాయని,నిర్మాణ దశలో ఉన్నాయని, వాటి గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారని, టి డ్కో గృహాలలో చేరేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అయితే అక్కడ ఎలాంటి మౌలిక వసతులు లేకపోవడం వలన ప్రజలు అక్కడికి వెళ్లాలంటే వెళ్లడం లేదని అన్నారు. ఇప్పటికే ఎస్ఆర్బిసి టిడ్కో గృహాలలో ఉన్న ప్రజలు సమస్యలతో జీవితాన్ని గడుపుతున్నారని, ముఖ్యంగా వాటర్ సప్లై సరిగా లేకపోవడం ఇంటి చుట్టూ చెత్త,పిచ్చి మొక్కలు ఉండడం వలన పాము, తేళ్ళ వంటి విష జీవులతో భయాందోళనకు గురవుతున్నారని, తాగేందుకు మంచినీరు కల్పించలేదని అక్కడ వెంటనే రెండు వాటర్ ట్యాంక్ లను ఏర్పాటు చేయాలని, పెన్షన్ తీసుకునే వృద్ధులు, వితంతువులకు పట్టణంలోకి వచ్చే తీసుకోవాలని చెబుతున్నారని,రేషన్ సరుకుల బండి రావడం లేదని రాత్రి వేళల్లో దొంగతనాలు జరుగుతున్నాయని, పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేస్తే అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేసిన వారవుతారని, అలాగే ఎంతోమంది చిన్న పిల్లలు ఉన్నారని అంగన్వాడి కేంద్రం, స్కూలు, హాస్పిటల్ లను ఏర్పాటు చేస్తే బాగుంటుందని అక్కడి ప్రజలు సమస్యలను వివరించారని తెలిపారు. ఇన్ని రకాల సమస్యలను పెట్టుకుని అక్కడ వెళ్లేందుకు ప్రజలు ఇష్టపడడం లేదని కుంటి సాకులు చెప్పడం సరైనది కాదని సమస్యలన్నిటినీ పరిష్కారం చేయాలని లేకుంటే సిపిఎం పార్టీగా టీడ్కో గృహాలపైనే భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని ఉన్నారు. అదేవిధంగా వైఎస్సార్ నగర్ లో కాల్వలు, రోడ్లు, వీధి లైట్స్ వేయించాలని వెంటనే సమస్య లను పరిష్కరం చేయాలని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు ప్రజా ప్రతినిధులు ఎవరు కన్నెత్తి చూడడం లేదని ఎన్నికల సమయంలో గుర్తు వస్తాము తర్వాత పూర్తిగా మమ్మల్ని మర్చిపోయి మా జీవితాలతో చెలగాటమాడుతున్నారని, దోమలపై దండయాత్ర అంటూనే ఫాగింగ్ కి మేము గుర్తు రాలేదని మమ్మల్ని పూర్తిగా మరిచిపోయారని నంద్యాల పట్టణానికి మాకు సంబంధం లేదు అనే విధంగా అధికారులు ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలందరికీ ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి నెలకు 1500 ఇస్తామన్న హామీని,ఉచిత బస్సు ప్రయాణ హామీని నెరవేర్చాలని ఇంట్లో ఎంతమంది చిన్నపిల్లలు ఉంటే వారందరికీ తల్లికి వందనం అమలు చేయాలని, ఒక సంవత్సరం అందర్నీ మభ్యపెట్టే ప్రయత్నం చేశారని అన్నారు. ఎండాకాలం లో ఇంట్లో ఫ్యాన్ వేసుకోవాలంటే కరెంటు చార్జీలు పెరగడం వలన భయాందోళనకు గురవుతున్నామని, గతంలో 200/- వస్తే 500/-, 500 రూపాయలు వస్తే ఇప్పుడు 1500 రూపాయలు కరెంటు బిల్లు వచ్చేలా పెరగడం వలన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక పోయిందని అన్నారు. ప్రజల్లో తిరుగుబాటు సంవత్సరం కాకముందే మొదలైందని కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పుడు నెరవేరుస్తాం అప్పుడు నెరవేరుస్తామని కాలం వెళ్లబుచ్చుతుందని, ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజల తిరుగుబాటుతో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# మహానందిలో వసతి గృహాలు కూల్చే సమయంలో ఇద్దరు మృతి

**ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 18:**
ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ శవక్షితాల్లో పేరుగాంచినది మహానంది అయితే మంగళవారం నాడు మహానంది క్షేత్రంలోని నాగనంది వసతి గృహాలు కూల్చే సమయంలో మంగళవారం ఇద్దరు మృతి చెందారు. నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు కందికాయ పల్లె సుబ్బరాయుడు(60) అక్కడికక్కడే మృతి చెందగా వడ్డే వెంకటేశ్వర్లు(50) ప్రమాద సమయంలో గాయపడగా చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక అక్కడ మృతి చెందారు. మృతుల్లో సుబ్బరాయునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉండగా వెంకటేశ్వర్లు కు భార్య మరణించగా ముగ్గురు కుమారులు ఉన్నట్లు తెలుస్తుంది. వీరందరూ కూలీలు గానే పనిచేస్తున్నట్లు సమాచారం. మహానంది దేవస్థానం పరిధిలోని నాగనంది వసతి గృహాలను కూల్చివేసేందుకు దేవాదాయ కమిషనర్ నుంచి ఆదేశాలు రావడంతో కూల్చివేతకు టెండర్ల ప్రక్రియ




పూర్తి అయిన అనంతరం గత ఐదు రోజుల నుంచి కూల్చివేత పనులు ప్రారంభించారు. కూల్చివేత సమయంలో గతంలో వసతి గృహాలు నిర్మాణానికి సహకరించిన దాతలకు సమాచారం వసతి గృహాలను కూల్చివేస్తున్నట్లు తెలియజేయలేదని దాతల నుండి ఆరోపణలు వినవస్తున్నాయి. సంఘటన స్థలాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి, ఏ ఈ ఓ మధు, మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి పరిశీలించి గాయపడ్డ వ్యక్తిని



నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తెదేపా నాయకుడు బన్నూరు రామలింగారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మృతుల ఇద్దరిని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని శవాగారానికి తరలించారు.
కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమా... మహానంది క్షేత్రంలోని నాగనంది వసతి గృహాలు కూచివేత సమయంలో ఇద్దరు మృతి చెందిన సంఘటనకు సంబంధించి సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యమేనని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# పోలీస్ అభ్యర్థులకు మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించాలి. -డివైఎఫ్ఐ

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 18:
కోర్టులో ఉన్న హియరింగ్ కేసుని వేగంగా పరిష్కరించి కానిస్టేబుల్ అభ్యర్థులకు మెయిన్ ఎగ్జామ్ నిర్వహించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య(డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శాంతియుతంగా పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులతో మంగళవారం నాడు డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. రామన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధు శేఖర్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ లు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం హాయంలో పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ 2022 నవంబర్ 28న విడుదల చేశారు. 2023లో జనవరి 22న ప్రిలిమ్స్ పరీక్షకు 4,592 మంది హాజరయ్యారు అయితే ప్రిలిమ్స్ పరీక్షలో 95208 మంది అర్హత సాధించారు. 2024 డిసెంబర్ 1 నుండి 85 వరకు ఈవెంట్స్ జరిగాయి. మెయిన్ ఎక్సమ్ నిర్వహించడానికి ఇంతవరకు ప్రభుత్వం నుండి




ఎటువంటి సమాధానం లేదు. అయితే యువగలం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు తప్ప, ఇంతవరకు కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అవుతున్న నిరుద్యోగులు గురించి ఆలోచించే పరిస్థితి ఈ కూటమి ప్రభుత్వానికి లేదని వారు అన్నారు. అయితే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యర్థులను రెడ్ బుక్ లో తన రాసుకునేటువంటి మాత్రమే అమలు చేస్తున్నారు తప్ప,నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలను విస్మరించారని వారన్నారు. దాదాపుగా ఆరు సంవత్సరాల నుంచి నిరుద్యోగులు ఎదురుచూస్తున్న అభ్యర్థులు ఒకవైపు కోచింగ్ సెంటర్లో వేలకు వేలకు ఫీజులు కడుతూ ఇబ్బంది పడుతూ ఉంటే ఈ ప్రభుత్వం మెయిన్ ఎగ్జామ్స్ నిర్వహించడానికి నిరుద్యోగులను ఎందుకు ఇబ్బందికి గురిచేస్తుందో మరి అర్థం కావడం లేదని అన్నారు. కానిస్టేబుల్ ఎగ్జామ్ కోసం ఎదురు చూస్తూ అభ్యర్థుల నిరాశ చెందుతుంటే ఈ ప్రభుత్వానికి పట్టదాని వారన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలని తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులను సమీకరించి చలో విజయవాడ కార్యక్రమానికి పిలిపి ఇవ్వడానికైనా మేము సిద్ధంగా ఉన్నామని వారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు 50 మంది పాల్గొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ కు డివైఎఫ్ఐ నాయకులు మరియు పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు కలిసి వినతి పత్రం ఇచ్చారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 19 మార్చి 2025

# సుగాలి ప్రీతి కేసును నీరు గార్చే ప్రయత్నం.

**- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్న చిత్త శుద్ధి లేదు.**

**- యూటర్న్ పై పవన్ కళ్యాణ్ స్పందించాలి.**

**- నాడు శిక్షిస్తానన్న పవన్ కళ్యాణ్ స్పందించాలి.**

**కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎండ్లూరి లాజరస్**



**కర్నూలు**మార్చి 18ఆంధ్ర ప్రగతి :
రాష్ట్రం లో సంచలనం సృష్టించిన దళిత విద్యార్థిని సుగాలి ప్రీతి అనుమానస్పద మృతి కేసును రాష్ట్ర ప్రభుత్వం నీరు గార్చె ప్రయత్నం చేస్తోందని జిల్లా కాంగ్రెస్ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఎండ్లూరి లాజరస్ మండిపడ్డారు.ఆయన మాట్లాడుతూ 2017 లో టిడిపి ప్రభుత్వ హయాంలోనే సుగలి ప్రీతి హత్యకు గురైందన్నారు.దోషులను కాపాడేందుకు చంద్రబాబు ఈ కేసును పక్కదారి పట్టిస్తున్నారన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్న చిత్త శుద్ధి ఆయనకు లేదన్నారు.అందుకే సీబీఐ నుండి తప్పించి విచారణను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే విధంగా రఘురామ రాజు అనే వ్యక్తి ద్వారా హైకోర్టు లో కౌంటర్ దాఖలు చేయించారని అన్నారు.గత ప్రభుత్వం లో కేసు దర్యాప్తు వేగవంతం చేసి దోషులను కఠినంగా శిక్షించాలని సీబీఐ కు అప్పగించిందన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం ఈ కేసును నిర్వీర్యం చేసేందుకు కుయుక్తులకు పాల్పడుతుందన్నారు. హత్య జరిగిన రెండేళ్ల వరకు చంద్ర బాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని,2017 సంవత్సరం ఆగస్టు నెలలో ఫోరెన్సిక్ వైద్యులు డాక్టరు శంకర్ స్పష్టంగా బాలిక పై అత్యాచారం, హత్య జరిగినట్లు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారన్నారు.అప్పట్లో కట్టమంచి రామలింగ రెడ్డి కుటుంబ సభ్యులపై ఎస్సీ ఎస్టీ కేసు, పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేశారన్నారు. అయితే 23 రోజుల వ్యవధి లోనే వారు బెయిల్ పైబయటకు వచ్చారన్నారు. ఈ కేసు పై ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాడు డీసీఎం కాకముందు శిక్షిస్తామని,దోషులను కఠినంగా శిక్షించేంత వరకు వదిలేది లేదని,వారిని తొక్కి పట్టి నార తీస్తానని నాడు పెద్ద పెద్ద మాటలు చెప్పి ఇప్పుడు స్పందించకుండా యూటర్న్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.
డిప్యూటీ సిఎం హోదాలో ఉండి న్యాయం చేయపోతే ఎలా అని ప్రశ్నించారు.హోం మంత్రి అనితా మహిళలకు రక్షణ కల్పించడం లో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు.

# మధ్యవర్తిత్వం పై న్యాయవాదులకు 40 గంటల శిక్షణ కార్యక్రమము







**కర్నూలు**మార్చి 18ఆంధ్ర ప్రగతి :: కర్నూలు జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యాలయం లో రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి/ జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ అధ్యక్షులు జి. కబర్ది గారు మరియు కార్యదర్శి శ్రీ బి. లీలా వెంకట శేషాద్రి గారి ఆధ్వర్యంలో మధ్యవర్తిత్యం పై న్యాయ వాదులకు, ఎన్. జి. ఓ. లకు ఏర్పాటు చేసిన 40 గంటల శిక్షణ తరగతులలో భాగం గా రెండవ రోజు కేరళ నుండి వచ్చిన మధ్యవర్తిత్వం శిక్షణ సిబ్బంది సురేష్ పి జి మరియు జ్యోతి గోపి నాధన్ లు మధ్యవర్తిత్యం పై శిక్షణ తరగతులను కొనసాగించారు. ఈ కార్యక్రమములో కర్నూలు,నంద్యాల జిల్లాల న్యాయవాదులు యన్. జి. ఓ లు పాల్గొన్నారు.

# రహదారుల్లో ప్రమాదాలు జరగకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





**కర్నూలు,** మార్చి 18ఆంధ్ర ప్రగతి :
రహదారుల్లో ప్రమాదాలు జరగకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం, వాహనాలను ఓవర్ టేక్ చేయడం, హెల్మెట్ ధరించకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, రహదారి నియమాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, వాహన దారులు హెల్మెట్ ధరించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముందుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో తప్పనిసరిగా హెల్మెట్ వాడేలా "నో హెల్మెట్ – నో ఎంట్రీ" అనే బ్యానర్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర బ్రిడ్జి వర్క్ పూర్తి చేశారని, బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కు సంబంధించి నేషనల్ హైవే అధికారులతో సమీక్ష నిర్వహించుకుని త్వరితగతిన భూసేకరణను పూర్తి చేయాలని కలెక్టర్ కర్నూలు ఆర్డీఓ ను ఆదేశించారు... అదే విధంగా వచ్చే సమావేశం నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు...కిడ్స్ వరల్డ్ నుండి రాజ్ విహార్ సర్కిల్ వరకు ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను వచ్చే సమావేశం నాటికి సమర్పించాలని కలెక్టర్ కర్నూలు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ ను ఆదేశించారు.. పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుకు సంబంధించి ఎన్హెచ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల కర్నూలు నగరంలో ట్రాఫిక్ రద్దీ చాలా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు.. బళ్లారి చౌరస్తా వద్ద ఉన్న ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఫ్రీ లెఫ్ట్ కు సంబంధించి, బస్ స్టాండ్ నుండి బెంగళూర్ రోడ్ కు వెళ్ళ వాహనాల కోసం ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రభుత్వ సర్వజన వైద్యశాల బయట ట్రాఫిక్ రద్దీ తగ్గించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ను ఆదేశించారు.. నగరంలో 156 సీసీ కెమెరా లకు గాను 135 కెమెరా లను ఇన్స్టాల్ చేశారని, మరో 21 సీసీ కెమెరా లకు సంబంధించిన లొకేషన్ లలో కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ అదనపు కమిషనర్ ను ఆదేశించారు...హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి నష్ట పరిహారం మంజూరు పెండింగ్ లో లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిటీసి, కర్నూలు ఆర్డీవో ను



ఆదేశించారు..ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రజలు హెల్మెట్ ను ఉపయోగించేలా అవగాహన కల్పించడంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, పెట్రోల్ షాపు లలో నో హెల్మెట్ – నో ఎంట్రీ అని బ్యానర్ లను ఏర్పాటు చేయాలన్నారు..గ్రామాల నుండి హైవే కి కనెక్ట్ అయ్యే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్ లు ఎక్కడ ఏర్పాటు చేయాలనే వివరాలు ఇచ్చామని, ఆ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, డిటిసి శాంతకుమారి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏవో సింధు సుబ్రమణ్యం, నేషనల్ హైవే పిడి లు, తదితరులు పాల్గొన్నారు..

# పన్నుల వసూళ్లకు అదనపు కౌంటర్






**కర్నూలు** మార్చి 18ఆంధ్ర ప్రగతి :నగరపాలక కార్యాలయంలో ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుముల చెల్లింపునకు, పన్ను వసూళ్ల కేంద్రం వద్ద జన తాకిడి రోజురోజుకు పెరుగుతూ వస్తుండడంతో, అదనపు కౌంటర్ ఏర్పాటు చేసినట్లు నగరపాలక కార్యాలయ మేనేజర్ యన్.చిన్నరాముడు తెలిపారు. ఈ మేరకు మంగళవారం అదనపు కౌంటర్‌ను మేనేజర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పన్ను చెల్లింపుదారులు నిరీక్షించకుండా, త్వరగా పన్నులు చెల్లించేందుకు వీలుగా అదనపు కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నగర ప్రజలు నగరపాలక కార్యాలయంలోనే కాకుండా, సంబంధిత సచివాలయంలో, ఆన్‌లైన్‌లో సైతం ఆస్తి పన్ను, తాగునీటి చార్జీలను చెల్లించవచ్చున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ భార్గవ్, సిబ్బంది వినోద్, తారక్ తదితరులు పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా

**విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ .**






**కర్నూల్** మార్చి 18ఆంధ్ర ప్రగతి : జిల్లా ఎస్పీ ఆదేశాలతో కర్నూల్ పోలీసులు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.అనుమానితులను విచారించారు.వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన చేశారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు .కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు.పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

# ఉమర్ అరబిక్ పాఠశాలను కాపాడుకుంటాం



**కర్నూలు** మార్చి 18ఆంధ్ర ప్రగతి :
కర్నూలు లోని ఉమర్ అరబిక్ పాఠశాలను పరిరక్షించాలని పూర్వ విద్యార్థులు, అవాజ్ కమిటీ ప్రతినిధులు, విద్యార్థి సంఘుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వంద సంవత్సరాల చరిత్ర ఉన్న ఉమర్ అరబిక్ పాఠశాలను ప్రైవేటు వ్యక్తులకు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతుందని వారు తెలిపారు. ఉమర్ అరబిక్ పాఠశాలను ప్రైవేటు పరం చేస్తే చూస్తూ ఉరుకోమని వారు హెచ్చరించారు. ముస్లిం మైనారిటీ స్టుడెంట్ ఆర్గనైజేషన్ ప్రసిడెంట్ సలీం మాలిక్ మాట్లాడుతూ ఉమర్ అరబిక్ పాఠశాలను కాపాడుకునేందుకు పోరాటాలకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా పోరాటం చేస్తుంటే కొందరు తెలుగు దేశం పార్టీ కి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని చెప్పడం సరికాదన్నారు. తాను కేవలం ముస్లిం మైనారిటీలకు సంబందించి ఏదైనా అన్యాయం జరిగితే రాజకీయాలకు సంబంధం లేకుండా పోరాటం చేస్తామని తెలిపారు. గతంలో మాజీమంత్రి బొత్స సత్యనారాయణ తెదేపా నేత షరీఫ్ ను అసభ్యంగా మాట్లాడితే ఖండించామన్నారు. అభివృద్ధి కోసం నారా లోకేష్ ను సైతం కలిసినట్లు ఆయన ఫోటోలు చూపారు. ఉమర్ అరబిక్ పాఠశాల పై అంజుమెన్ కమిటీ సభ్యులు స్పష్టత ఇవ్వడం లేదని సలీం మాలిక్ తెలిపారు. ఉమర్ అరబిక్ పాఠశాలలో ఇంగ్లీషు ను ప్రవేశపెట్టిన ఉర్దూ బాషను కొనసాగించాలన్నారు. విద్యార్థులకు ఉచితంగానే విద్య చెప్పాలన్నారు.

# జిల్లాలో గంజాయి సాగు, మత్తు పదార్థాల సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టే విధంగా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**








**కర్నూలు,** మార్చి 18ఆంధ్ర ప్రగతి :
జిల్లాలో గంజాయి సాగు, మత్తు పదార్థాల సరఫరా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టే విధంగా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు.. ముఖ్యంగా యూనివర్సిటీలు, మెడికల్ కళాశాలలు, ఇతర కళాశాలల్లో మత్తు పదార్థాల వినియోగం లేకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఇలాంటివి ఏవైనా జరుగుతుంటే దాచి పెట్టవద్దని, విద్యార్థుల భవిష్యత్తు కు సంబంధించిన అంశమని, వెంటనే పోలీస్ కు సమాచారం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రతి పాఠశాల, కళాశాలల్లో మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలు, టోల్ ఫ్రీ నంబర్ వివరాలతో శాశ్వతంగా ఉండే విధంగా హోర్డింగ్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు...పొలాల్లో గంజాయి సాగు గురించి వ్యవసాయ శాఖ అధికారులతో పాటు వీఆర్వో ల ద్వారా సమాచారం తీసుకుని పోలీసు శాఖకు అందించాలని ఆదోని సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు..ఎక్సైజ్, అటవీ శాఖల అధికారులు కూడా గంజాయి సాగు, మత్తు పదార్థాల వినియోగం పట్ల నిఘా ఉంచాలని ప్రాంతాల్లో కూడా గంజాయి సాగుపై నిఘా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి పాఠశాలల్లో వ్యాస రచన, వక్తృత్వ పోటీలు, ర్యాలీలు, ప్రతిజ్ఞ ల ద్వారా విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని డీఈవో ను ఆదేశించారు.. ఇందుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను కూడా రూపొందించుకోవాలని ఎస్పీ డిఈఓ కు సూచించారు. మిరప పంట మధ్యలో గంజాయి సాగు చేసే అవకాశం ఉన్నందున వ్యవసాయ శాఖ వారు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు గంజాయి సాగు చట్టపరంగా నేరం అనే విషయం పూర్తిగా అర్థమయ్యేలా వివరించాలని ఎస్పీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. కర్నూలు నగరంలో ఉన్న వార్డు సెక్రటేరియట్ లు వచ్చే ఫిర్యాదులను పోలీస్ శాఖకు అందించేలా అడ్మిన్ సెక్రటరీకి తగిన ఆదేశాలు జారీ చేయాలని ఎస్పీ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. బస్సులు, రైళ్ళ ద్వారా వీటి రవాణాను పూర్తిగా అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఈ అంశంపై డ్రైవర్లు, కండక్టర్లకు అవగాహన కల్పించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాల వినియోగానికి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ పి పేర్కొన్నారు.
సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, అదనపు మున్సిపల్ కమీషనర్ ఆర్జీవి కృష్ణ, ఎక్సైజ్ సూపరిన్టెండెంట్ సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నచిన్న కేసుల్లో బెయిల్ నిరాకరణలు

### ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీం అసహనం

### ప్రజాస్వామ్యంలో పోలీస్ రాజ్యం కారాదని వ్యాఖ్య



న్యూఢిల్లీ,మార్చి 18ఆంధ్ర ప్రగతి :టయిల్ కోర్టుల తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. చాలా సాధారణ కేసుల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ బెయిల్ పిటిషన్లను తిరస్కరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పు బట్టింది. ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదని హితవు పలికింది. ఒక చిన్న కేసులో బెయిల్ కోసం దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఒక ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదు. ఇక్కడ నిజాలతో సంబంధం లేకుండా చట్టం అమలుచేసే సంస్థలు కొందరు వ్యక్తులను నిర్బందించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తారు. అలా చేయడం ఆమోదయోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం.. చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి. ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్ల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనవసరంగా వ్యవస్థపై భారం పడుతోందని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఒక చిన్న కేసులో రెండేళ్లకు పైగా కస్టడీలో ఉన్న నిందితుడికి బెంచ్ బెయిల్ మంజూరుచేసింది. దర్యాప్తు పూర్తయి ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టు, గుజరాత్ హైకోర్టు తిరస్కరించాయి. మేజిస్ట్రేట్లు విచారించగలిగే కేసుల్లో బెయిల్ విషయాలను సుప్రీంకోర్టు ముందుకుతీసుకురావడం దురదృష్టకరమని అభయ్ ఎస్ ఓకా అసహనం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని గురించి ప్రస్తావించడం ఇదే తొలిసారి కాదు. చిన్నచిన్న నేరాలకు సంబంధించిన కేసుల్లోను బెయిల్ మంజూరుచేయడంలో ట్రయల్ కోర్టులు, హైకోర్టులు మరింత ఉదారవాద వైఖరితో వ్యవహరించాలని సూచించింది.

# అమెరికా ఫస్ట్ అంటే.. అమెరికా మాత్రమే కాదు

### యూఎస్ ఇంటిలిజెన్స్ చీఫ్ తులసి గబ్బర్డ్



న్యూఢిల్లీ,మార్చి 18ఆంధ్ర ప్రగతి : అమెరికా అధ్యక్షులు ట్రంప్ 'అమెరికా ఫస్ట్' పాలసీ అర్థం అమెరికా మాత్రమే అని తప్పుగా అర్థం చేసుకోకూడదని అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసి గబ్బర్డ్ మంగళవారం వ్యాఖ్యానించారు. రైసినా డైలాగ్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. భారత్-అమెరికా సంబంధాన్ని విస్తరించడంలో చాలా అవకాశం ఉందని అన్నారు. గత నెల వాషింగ్టన్ డిసిలో జరిగిన సమావేశంలో ప్రధాని మోడీ, ట్రంప్‌లు ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే అంశాలపై దృష్టిసారించారని అన్నారు. ఈ సమావేశాన్ని ఇద్దరు పాతస్నేహితుల పున:కలయికగా అభివర్ణించారు. ట్రంప్ అమెరికా ఫస్ట్ పాలసీ మాదిరిగానే, ప్రధాని మోడీ ఇండియా ఫస్ట్ అనే పాలసీకి కట్టు-బడి ఉన్నారని అన్నారు. అమెరికా ఫస్ట్ అంటే అమెరికా మాత్రమే అని తప్పుగా అర్థం చేసుకోకూడదని తులసి గబ్బర్డ్ అన్నారు. రెండు దేశాల మధ్య భాగస్వామ్యం, స్నేహం పెరుగుతూనే ఉంటాయని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. శాంతి భద్రతల స్థిరత్వాన్ని ట్రంప్ కట్టుబడి ఉన్నారని అన్నారు.

--------------

# ఔరంగజేబ్ సమాధి తొలగింపునకు డిమాండ్

### నాగపూర్‌లో హింసాత్మక ఘటనలు - పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ అమలు



ముంబై మార్చి 18ఆంధ్ర ప్రగతి :మహారాష్ట్రలోని శంభాజీ నగర్‌లోని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని డిమాండ్‌ల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సోమవారం అర్ధరాత్రి నాగ్‌పుర్‌లోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో వీటిని అదుపు చేసేందుకు అధికార యంత్రాంగం ప్రయత్నిస్తుంది. నాగ్‌పుర్‌లోని పలు ప్రాంతాల్లో పోలీసులు కర్ఫ్యూ విధించారు. ఈమేరకు స్థానిక పోలీస్ కమిషనర్ రవీందర్‌కుమార్ సింగల్ ఉత్తర్వులు జారీ చేసినట్లు-ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నాగ్‌పుర్ నగర పరిధిలోని కొత్వాలి, గణేశ్‌పేట్, లకడ్‌గంజ్, పచ్పావులి, శాంతినగర్, సక్కర్‌దర, నందన్‌వన్, ఇమామ్వాడ, యశోధర నగర్, కపిల్‌నగర్‌లలో కర్ఫ్యూ విధించారు. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని వెల్లడించారు. ఎవరైనా కర్ఫ్యూ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక, నాగ్‌పుర్‌లోని హంసపురి ప్రాంతంలో రెండు వర్గాల మధ్య అర్ధరాత్రి ఘర్షణలు జరిగాయి. కొందరు దుండగులు వాహనాలకు నిప్పంటించడంతో పాటు- ఆ ప్రాంతంలోని నివాసాలు, షాపులను ధ్వంసం చేశారు. ఈ ఘటనల్లో దాదాపు 20 మంది గాయపడ్డారు. వారిలో 15 మంది పోలీసు సిబ్బంది ఉన్నారు. ఘర్షణకు కారకులైన 17 మందిని అదుపులోకి తీసుకున్నట్లు- అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని తెలిపారు. సోమవారం మధ్యాహ్నం మహల్ ప్రాంతంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం వద్ద బజరంగ్‌దళ్ కార్యకర్తలు నిర్వహించిన ప్రదర్శన అనంతరం సమస్య మొదలైంది. ఈ ప్రదర్శనలో ఓ వర్గానికి చెందిన మత గ్రంథాన్ని కాల్చారన్న వదంతులు వ్యాపించాయి. దీంతో మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సోమవారం మధ్యాహ్ననికల్లా కొత్వాలి, గణేశ్‌పేట్ ప్రాంతాల్లోనూ హింస చెలరేగింది. చిట్నీస్ పార్క్, శుక్రవారి తలావ్ ప్రాంతాల్లో అత్యధికంగా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. సమస్యాత్మక గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి చేశారు. మరోవైపు.. ఔరంగజేబు స్మారకం వద్ద భద్రతను అధికారులు కట్టుదిట్టం చేశారు. శంభాజీనగర్ జిల్లా ఖుల్దాబాద్‌లో ఉన్న సమాధి వద్దకు వెళ్లేవారు భద్రతా సిబ్బంది వద్ద రిజిస్టర్‌లో సంతకాలు చేయడంతోపాటు తమ గుర్తింపుపత్రాలను చూపించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

# ఉపాధిహామీని నీరుగార్చే యత్నం

### రాజ్యసభలో లో సోనియా ఆవేదన



న్యూఢిల్లీ,మార్చి 18ఆంధ్ర ప్రగతి :

ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం బలహీనపరచడం బాధాకరం అని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ సోనియా గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై రాజ్యసభలో సోనియా మాట్లాడారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని క్రమపద్ధతిలో బలహీనపరచడం చాలా ఆందోళనకరం అని తెలిపారు. బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 86,000 కోట్లు స్తబ్దుగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పథకం బహుళ సవాళ్లను ఎదుర్కొంటోందని చెప్పారు. వేతన చెల్లింపుల్లో నిరంతరం జాప్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అలాగే ప్రస్తుతం చెల్లిస్తున్న నగదు కూడా సరిపోదని.. దాన్ని రూ.400 కనీస వేతనంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సకాలంలో వేతనం ఇవ్వకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని సభ దృష్టికి సోనియా తీసుకొచ్చారు. ఇక పథకాన్ని మరింత విస్తరించడానికి తగినంతగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని కేంద్రాన్ని సోనియా కోరారు.

# అసెంబ్లీ ఆవరణలో అరకు కాఫీ స్టాల్

### రుచి చూసిన స్పీకర్, సిఎం తదితరులు





అమరావతి, మార్చి 18ఆంధ్ర ప్రగతి :
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో రెండు అరకు కాఫీ స్టాళ్లను ఏర్పాటు చేశారు. వీటిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి గుమ్మడి సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు. స్పీకర్ అయ్యన్న, డిప్యూటీ స్పీకర్ రఘురామ, పవన్‌కల్యాణ్‌కు చంద్రబాబు కాఫీ అందించారు. సీఎం సహా వారంతా కాఫీ రుచి చూశారు. శాసనమండలి ప్రాంగణంలో మరో కాఫీ స్టాల్‌ను ఛైర్మన్ మోషేను రాజు ప్రారంభించారు. కాఫీ రుచి బాగుందని వీరంతా కితాబునిచ్చారు. అరకు కాఫీని మరింత ఉధృతంగా ప్రమోట్ చేయాల్సి ఉందని వీరు అభిప్రాయపడ్డారు.

# ఢిల్లీ నుంచి ఎప్పుడొస్తారు?

### కొల్లేరు రైతుల సమస్యపై మాట్లాడాలి డిప్యూటి సిఎం పవన్‌తో బొత్స మాటామంతీ



అమరావతి,మార్చి 18ఆంధ్ర ప్రగతి :

అసెంబ్లీ సమావేశాల్లో అప్పుడప్పుడు ఆసక్తికర సంఘటనలు జరగడం సర్వసాధారణంగా చూస్తుంటాం. అధికార, విపక్ష నేతల మధ్య సరదా సంభాషణలు, సీరియస్ డిస్కషన్‌లు జరుగుతుంటాయి. సభలో ఒకరిపై ఒకరు మాటల యుద్ధాలు చేసుకునే నేతలు.. అసెంబ్లీ ప్రాంగణాల్లో మాత్రం వారి మధ్య చమత్కారాలు, సరదా మాటలు దొర్లుతుంటాయి. అప్పుడప్పుడు పలు సమస్యలపై కూడా చర్చలు చేస్తుంటారు. ఇప్పుడు ఏపీ అసెంబ్లీలోనూ ఇలాంటి సంఘటనే జరిగింది. డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ , మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. అసెంబ్లీలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల గ్రూప్ ఫోటో సందర్భంగా వీరిద్దరి మధ్య ఓ అంశం చర్చకు వచ్చింది. ఎలా ఉన్నారు అంటూ డిప్యూటీ సీఎంను బొత్స పలకరించారు. గ్రూప్ ఫోటో అనంతరం తిరిగి వెళుతూ మరోసారి కాసేపు డిప్యూటీ- సీఎంతో బొత్స మాట్లాడారు. ఢిల్లీ నుంచి వచ్చాక ఎప్పుడు సభకు వస్తారు అని పవన్‌ను బొత్స అడిగారు. ఎప్పుడు వస్తారో చెపితే కొల్లేరులో అటవీ శాఖ సర్వే వల్ల నష్టపోతున్న రైతులు డెలిగేషన్ వచ్చి కలుస్తుందని తెలిపారు. దీంతో ఎప్పుడు వచ్చేది చెబుతానని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా కొల్లేరు వాసుల అభ్యర్థనను డిప్యూటీ సీఎంకు దృష్టికి తీసుకొచ్చారు బొత్స. సుప్రీం కోర్టులో కేసు వేయడంతో ఈ నెల 9 నుంచి అటవీశాఖ సర్వే నిర్వహిస్తోందని.. మూడు నెలల్లోగా స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని గత ఏడాది డిసెంబర్‌లో సుప్రీం కోర్టు ఆదేశించిందని చెప్పారు. బుధవారం సుప్రీం కోర్టులో కొల్లేరు వ్యాజ్యంపై విచారణ జరుగనుందని.. దీంతో అటవీ శాఖ సర్వే వల్ల నష్టపోతున్న రైతుల్లో ఆందోళన నెలకొందన్నారు. ఈ కారణంగా వారి డేలిగేషన్ వచ్చి కలుస్తారు -టైం ఇవ్వాలని బొత్స కోరారు. దీంతో ఢిల్లీ నుంచి రాగానే సమయం ఇస్తామని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ చెప్పారు. కాగా.. ఫోటో సెషన్ ముగించుకుని పవన్ లోపలికి వెళ్తున్న సమయంలో బొత్స సత్యనారాయణ, వైసీపీ ఎమ్మెల్సీలు ఎదురొచ్చి మరీ డిప్యూటీ- సీఎంను కలిశారు. 'బాగున్నారా , ఆరోగ్యం ఎలా ఉంది' అంటూ పవన్‌ను బొత్స పలకరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్, బొత్స సత్యనారాయణ పరస్పరం కరచాలనం చేసుకున్నారు.

# మంత్రి లోకేశ్ ఆదేశాలతో ఒంటిపూట బడుల టైమింగ్స్ లో మార్పు



అమరావతి మార్చి 18ఆంధ్ర ప్రగతి :
వేసవి నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఏపీలో ఒంటిపూట బడులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ఎగ్జామ్ సెంటర్ లు ఉన్న స్కూళ్లలో అధికారులు మధ్యాహ్నం పూట బడులు నిర్వహిస్తున్నారు. ఉదయం 9.30 గంటలకు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష మొదలవుతుండగా మధ్యాహ్నం 12.45 గంటలకు పరీక్ష పూర్తవుతోంది. ఆ తర్వాత జవాబు పత్రాలను సీల్ చేసి పరీక్షా కేంద్రం నుంచి పంపిస్తున్నారు. మధ్యాహ్నం 1.15 గంటల నుంచి ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్కూలుకు వచ్చిన విద్యార్థులు పదో తరగతి జవాబు పత్రాలు పంపించేంత వరకు ఎండలో వేచి చూడాల్సి వస్తోందని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ విషయం మంత్రి నారా లోకేశ్ దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించారు. ఒంటిపూట బడులను మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో టెన్త్ పరీక్షా కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నాయి.

# 50 ఏళ్లకే పెన్షన్ ప్రతిపాదన ఆలోచిస్తాం

### కేవలం మరణించిన వారి పెన్షన్లు మాత్రమే తొలగించాం


### మండలిలో పెన్షన్లపై సభ్యుల ప్రశ్నలకు మంత్రి సమాధానం



అమరావతి మార్చి 18ఆంధ్ర ప్రగతి :50 ఏళ్లకు పెన్షన్లు ఇచ్చేందుకు పరిశీలన చేస్తున్నాం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు యాభై ఏళ్లకే పెన్షన్లు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచటానికి ఐదేళ్ల సమయం తీసుకుంది. మేము రాగానే వెంటనే ఒక వెయ్యి పెంచాం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండలిలో పలువురు సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తొలిసారి పెన్షన్లు మొదలుపెట్టారు. 2014లో పెన్షన్ వెయ్యి నుంచి రెండు వేలకు టీడీపీ ప్రభుత్వం పెంచింది. వృద్ధాప్య పెన్షన్లతో పాటు మత్స్యకార, ట్రాన్స్ జెండర్ పెన్షన్లు కూడా ఇస్తున్నాం. కేవలం మరణించిన వారి పెన్షన్లు మాత్రమే తొలగించాం అని వివరించారు. ఏపీ శాసనమండలిలో పెన్షన్లపై వైసీపీ సభ్యులు ప్రశ్నలు సంధించారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యే సమయానికి 53 లక్షల మందికి పెన్షన్‌లు ఉన్నాయని, కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి 65 లక్షలకు పెన్షన్లు పెరిగాయని వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పేర్కొన్నారు. ఇప్పుడు పెన్షన్లు ఎన్ని తొలగించారని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చాక 1.89 లక్షల మందికి తగ్గించారని, బడ్జెట్‌లో ఉన్న పెన్షన్లకి సరిపడా కేటాయింపులు చేయలేదని వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ ఫైర్ అయ్యారు. వైసీపీ సభ్యుల ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఇబ్బడిముబ్బడిగా పెన్షన్లు మంజూరు చేసింది. కూటమి అధికారంలోకి వచ్చాక 1.89 లక్షల మందికి తగ్గించారు. బడ్జెట్‌లో ఉన్న పెన్షన్లకి సరిపడా కేటాయింపులు చేయలేదు. మీరు 50 ఏళ్లకే ఇస్తామన్న పెన్షన్లు ఇస్తారా? లేదా?. పెన్షన్ల పరిశీలన అంటూ తగ్గిస్తూ వెళ్తున్నారు. కూటమి నేతలు హామీ ఇచ్చిన విధంగా అర్హులకు పెన్షన్లు ఇవ్వాలని వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ డిమాండ్ చేశారు. 'జగన్ ముఖ్యమంత్రి అయ్యే సమయానికి 53 లక్షల మందికి పెన్షన్లు ఉన్నాయి. కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి 65 లక్షలకు పెన్షన్లు పెరిగాయి. ఇప్పుడు పెన్షన్లు తొలగిస్తే ఎన్ని తొలగించారు?' అని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ప్రశ్నించారు. 'యాభై ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారు. కొత్త ప్రభుత్వం వచ్చి 10 నెలలు గడుస్తున్నా ఇంతవరకూ ఏ ప్రతిపాదన చేయలేదని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేరొన్నారు.

# ఐపీఎల్ మ్యాచ్ వీక్షకులకు బంపర్ బొనాంజా

- వీక్షకులకు ఉచిత మెట్రో రైలు రవాణా
- చెన్నై మెట్రో శాఖ కీలక నిర్ణయం




క్రికెట్ ప్రపంచంలో ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభానికి సిద్ధమైంది. కొన్ని గంటల్లో ఈ మహా క్రీడా సంగ్రామం ప్రారంభం కానుండగా.. మ్యాచ్ వీక్షించే అభిమానులకు బంపర్ బొనాంజా తగిలింది. క్రికెట్ ప్రియులు అతికష్టంగా సంపాదించిన ఐపీఎల్ మ్యాచ్‌కు సంబంధించి చెన్నై మెట్రో శాఖ బంపర్ ఆఫర్ ప్రకటించింది. మ్యాచ్ చూసే ప్రజలందరికీ ఉచిత మెట్రో రైలు రవాణా కల్పిస్తున్నట్లు శుభవార్త వెల్లడించింది. క్రికెట్ మ్యాచ్‌లు చూసే ప్రతి ప్రేక్షకుడికి ఉచితంగా మెట్రో రైలు రవాణా కల్పిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.తమిళనాడు తరఫున ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. విజిల్ పోడు అంటూ ఎల్లో ఆర్మీ ఐపీఎల్‌లో రచ్చ చేస్తోంది. ఎల్లో ఆర్మీకి తమిళనాడు వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. మరి అలాంటి చెన్నై సూపర్ కింగ్స్ తమపై ఆదరభిమానులు చూపిస్తున్న ప్రేక్షకులకు అదిరిపోయే కానుక అందించింది. మ్యాచ్‌లకు వచ్చే ప్రతి ప్రేక్షకుడికి ఉచిత మెట్రో రైలు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఐపీఎల్ సీజన్‌లో ప్రయాణికులందరికీ చెన్నైలో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తూ మెట్రో సంస్థ ప్రకటించింది. క్రికెట్ మ్యాచ్‌లు చూసే ప్రతి వీక్షకుడికి చెన్నై సూపర్ కింగ్స్‌తో చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్ ఒప్పందం కుదుర్చుకుంది. ఐపీఎల్‌లో జరిగే ప్రతి మ్యాచ్ కు వెళ్లే ప్రేక్షకుడికి ఉచిత ప్రయాణం అందించనున్నట్లు ఒప్పందం కుదుర్చుకున్నారు. మెట్రో స్టేషన్ నుంచి గవర్నర్‌మెంట్ ఎస్టేట్ వరకూ రాను పోను మెట్రో రైలు సేవలు క్రికెట్ వీక్షకులు ఉచితంగా వినియోగించుకోవచ్చు.ఉచిత ప్రయాణ సదుపాయానికి సంబంధించిన కొన్ని నిబంధనలు విడుదల చేసింది. మ్యాచ్‌లు ఉన్న రోజులు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. మెట్రో రైలు సేవలు వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. మ్యాచ్ జరిగిన రోజు అర్ధరాత్రి ఒంటి గంట వరకూ మెట్రో సేవలు అందుబాటులో ఉండనున్నాయి. ప్రయాణికుల డిమాండ్‌ను బట్టి మెట్రో రైలు సేవల వేళలను చెన్నై మెట్రో సంస్థ ప్రకటించనుంది.

# ధోనీ చాలా ఫిట్‌గా కనిపిస్తున్నాడు

- బౌలర్లందరిపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడు
- ధోని కంటే గొప్పోడిని నేను చూడలేదు
- ధోనీపై హర్భజన్ ప్రశంసల వర్షం



టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్?కు గుడ్?బై చెప్పినా ఐపీఎల్‌లో మాత్రం కొనసాగుతున్నాడు. 43 ఏళ్ల వయసులోనూ అద్భుతమైన ఫిట్?నెస్?తో ఐపీఎల్?లో ఫ్యాన్స్?ను అలరిస్తున్నాడు. మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న ఐపీఎల్ 2025 సీజన్ కోసం మహీ ఫిబ్రవరిలోనే చెన్నైకి చేరుకొని రెగ్యులర్?గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. అయితే ఇటీవలే టీమ్?ఇండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, ధోనీ ఓ వివాహ వేడుకలో కలుసుకున్నారు. ఈ క్రమంలో ధోనీతో జరిగిన సంభాషణ గురించి భజ్జీ తెలిపాడు. తాను ఇటీవలే ధోనీని ఓ ఫ్రెండ్ కుమార్తె వివాహ వేడుకలో కలిశానని హర్భజన్ సింగ్ వెల్లడించాడు. అప్పుడు ధోనీ చాలా ఫిట్‌గా, దృఢంగా కనిపించాడని చెప్పాడు. "ఈ వయసులో ఏం చేస్తున్నావు (ఫిట్‌నెస్‌ను ఉద్దేశించి), కష్టమే కదా' అని అన్నాను. 'అవును ఈ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం కష్టమే. కానీ, నేను చేయాలనుకుంటున్నది ఇదే. నేను దానిలో ఆనందాన్ని పొందుతాను. ఫిట్‌గా ఉంటూ ఆటను కొనసాగించాలనుకుంటున్నా" అని ధోనీ బదులిచ్చినట్లు హర్భజన్ సింగ్? చెప్పాడు.ఏడాది పొడవునా ఎలాంటి క్రికెట్ ఆడకుండా ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం అనేది చాలా కష్టమేనని భజ్జీ వ్యాఖ్యానించాడు. కానీ, అది ఎలా సాధ్యమో ధోనీ చేసి చూపిస్తున్నాడని కొనియాడాడు. దోనీ ఇతరుల కంటే మెరుగ్గా ఏదో చేస్తున్నాడని, నామమాత్రంగా జట్టులో కొనసాగడం లేదన్నాడు. తన బ్యాటింగ్‌తో ధోనీ బౌలర్లందరిపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడని పేర్కొన్నాడు. "ఒకట్రెండు నెలలుగా ధోనీ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఎన్ని ఎక్కువ బంతులు ఆడితే ఆ స్థాయిలో సిక్సర్లు వస్తాయి. ధోనీ చెన్నైలో ప్రతిరోజూ 2-3 గంటలు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇంత వయసులో కూడా గ్రౌండ్‌కి మొదటగా వచ్చి అందరికంటే ఆఖరిగా వెళ్లే వ్యక్తి ప్లేయర్ దోనీనే. అదే ధోనీకి, ఇతర క్రికెటర్లకు ఉన్న తేడా. వికెట్ కీపింగ్‌లోనూ ధోనీని మించినవారిని నేను చూడలేదు. " అని ధోనీపై హర్భజన్ ప్రశంసలు కురిపించాడు.కాగా, ఐపీఎల్ 18వ ఎడిషన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే అన్ని ఐపీఎల్ ఫ్రాంచైజీలు ప్రాక్టీస్ ను ముమ్మరంగా చేశాయి. ఈ సీజన్‌లో సీఎస్కే తన తొలి మ్యాచ్ ముంబయి ఇండియన్స్‌తో తరపడనుంది. మార్చి 23న చెపాక్‌లో ఈ మ్యాచ్ జరగనుంది.

# పృథ్వీ షాకు చాలా కష్టకాలం నడుస్తోంది

- షా చాలా అండర్ రేటెడ్ క్రికెటర్: శశాంక్ సింగ్ కీలక వ్యాఖ్యలు

భారత క్రికెట్ లో పృథ్వీ షాది ప్రత్యేకమైన ప్రస్థానం అనడంలో సందేహం లేదు. మరో సచిన్ టెండూల్కర్ అనుకున్న వ్యక్తి ఇప్పుడు అనామకంగా మిగిలాడు. ఎంతవేగంగా అంతర్జాతీయ యవనికలో అడుగు పెట్టాడో అంతే వేగంగా తెరమరుగైయ్యాడు. భారత్ తరఫున ఐదు టెస్టులు, ఆరు వన్డేలు, ఒక టీ20 ఆడిన షా.. ఆ తర్వాత జాతీయ జట్టు కాదు కదా.. కనీసం డొమెస్టిక్ లెవల్లో కూడా సత్తా చాట లేక పోయాడు. తాజాగా అతని గురించి షా మిత్రుడు, ఐపీఎల్ సంచలనం శశాంక్ సింగ్ వ్యాఖ్యానించాడు. తనకు 13 ఏళ్ల వయసున్నపటి నుంచి షా తనకు తెలుసని, కొన్ని కారణాల వల్ల అతని డౌన్ ఫాల్ స్టార్ట్ అయిందని వ్యాఖ్యానించాడు. నిజానికి షాకు ఇప్పుడు చాలా కష్టకాలం నడుస్తోంది. ఐపీఎల్ 2025లో అన్ సోల్డ్ గా మిగిలిన షా.. విజయ్ హజారేట్రోఫీ, రంజీ ట్రోఫీలలో ముంబై జట్టు నుంచి కూడా ఉద్వాసనకు గురయ్యాడు. తాజాగా రూట్ మొబైల్ కప్పులో తను బరిలోకి దిగాడు. షా చాలా అండర్ రేటెడ్ క్రికెటర్ అని, తను సత్తా చాటడం భారత క్రికెట్ కు ముఖ్యమని శశాంక్ అభివర్ణించాడు. యశస్వి జైస్వాల్, శుభమాన్ గిల్ స్థాయిలో తను ఓపెనర్ గా ఎదిగేవాడని, అయితే కొన్ని కారణాల వల్ల తన డౌన్ ఫాల్ ప్రారంభమైందని పేర్కొన్నాడు. ఇప్పటికైనా కొన్ని మార్పులు చేస్తే, తను తిరిగి గాడిలో పడతాడని పేర్కొన్నాడు. పది గంటలకే పడుకోవడం, స్ట్రిక్టు డైట్ పాటించడం, మరికొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా తను బౌన్స్ బ్యాక్ కాగలడని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఈ మార్పులతో తనకు ఎదురే ఉండబోదని వ్యాఖ్యానించాడు. నిజానికి గత సీజన్ శశాంక్ సింగ్ కెరీర్ కు టర్నింగ్ పాయింట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. వేలంలో అనూహ్యంగా శశాంక్ ను కొనుగోలు చేసిన పంజాబ్ కింగ్స్ కు లక్కు కలిసొచ్చింది. ఈ సీజన్లో 165 స్ట్రైక్ రేట్ తో 354 పరుగులు సాధంచాడు. ఎన్నో మ్యాచ్ ల్లో కీలక ఇన్నింగ్స్ తో ఆకట్టుకున్నాడు. పంజాబ్ తో పాటు మిగతా క్రికెట్ ప్రేమికుల మనసు దోచాడు. దీంతో అతనిపై ఫ్రాంచైజీ ఎనలేని విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. పంజాబ్ తరపు మొట్టమొదటి రిటెన్షన్ గా శశాంక్ నే ఎంచుకోవడం విశేషం. 5.5 కోట్ల రూపాయలతో తనను రిటైన్ చేసుకుంది. తను అన్ క్యాప్డ్ ప్లేయర్ కాబట్టి, ఆ ధర పలికింది. భారత జట్టుకు ప్రాతినిథ్యం వహించి క్యాప్డ్ ప్లేయర్ కేటగిరీలో ఉన్నట్లయితే తనకు భారీ ధర పలికేదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక గతేడాది గూగుల్లో అత్యధిక మంది సెర్చ్ చేసిన అథ్లెట్లలో శశాంక్ పేరు ప్రముఖంగా నిలిచింది. ఒక్క హార్ధిక్ మాత్రమే ఈ జాబితాలో టాప్-10లో నిలిచాడు. ఈ ఏడాది పంజాబ్ కింగ్స్ తరపున బరిలోకి దిగనున్న శశాంక్.. నూతన సారథి శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో ఆడనున్నాడు.






# రేపు ఐపీఎల్ జట్ల కెప్టెన్లతో బోర్డు సమావేశం

ఐపీఎల్ వారంలోకి వచ్చేశాం. ఈనెల 22 నుంచి మెగాటోర్నీ ప్రారంభం కాబోతోంది. కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ తో ఐపీఎల్ 2025 అధికారికంగా ప్రారంభం కాబోతోంది. అయితే అంతకన్నా ముందే ఈనెల 20న అన్ని జట్ల కెప్టెన్లతో సమావేశాన్ని బీసీసీఐ ఏర్పాటు చేయనుంది. ఈ సమావేశం బోర్డు హెడ్ క్వార్టర్ అయిన ముంబైలో జరుగుతుంది. క్రికెట్ సెంటర్లో నాలుగు గంటలపాటు ఈ కార్యక్రమం జరుగుతుంది. తొలి గంటలో ఈ సీజన్ లోని మార్పులు గురించి, ఆ తర్వాత స్పాన్సర్లకు సంబంధించిన కార్యక్రమాలు, ఆ తర్వాత కెప్టెన్లతో ఫొటో షూట్ నిర్వహించనున్నారు. ఇక ఈ టోర్నీలో ఇప్పటికే అన్ని జట్ల కెప్టెన్ల ప్రకటన కూడా పూర్తయ్యింది. చెన్న సూపర్ కింగ్స్ ( కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్), రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (రజత్ పాటీదార్), సన్ రైజర్స్ హైదరాబాద్ (పాట్ కమిన్స్), ముంబై ఇండియన్స్ (హార్దిక్ పాండ్యా), గుజరాత్ టైటాన్స్ (శుభమాన్ గిల్), కోల్ కతా నైట్ రైడర్స్ (అజింక్య రహానే), లక్నో సూపర్ జెయింట్స్ (రిషభ్ పంత్), ఢిల్లీ క్యాపిటల్స్ (అక్షర్ పటేల్), రాజస్థాన్ రాయల్స్ (సంజూ శాంసన్), పంజాబ్ కింగ్స్ (కెప్టెన్ శ్రేయస్ అయ్యర్) ఐపీఎల్ 2025లో పాల్గొంటున్నాయి. ఐపీఎల్ షెడ్యూల్ గతంలోనే ప్రకటించారు. ఈసారి 74 మ్యాచ్ లను ఆడనున్నారు. అందులో 12 డబుల్ హెడర్లు అంటే ఒకేరోజు రెండు మ్యాచ్ లు ఉండనున్నాయి. తొలి డబుల్ హెడర్ ఆదివారం జరుగుతుంది. తొలి మ్యాచ్ లో సన్ రైజర్స్, రాజస్థాన్ మధ్య మ.3.30 గం.లకు మ్యాచ్ జరుగుతుంది. ఆ తర్వాత సా.7.30 గం.లకు చెన్నైతో ముంబై తలపడనుంది. ఆ తర్వాత వైజాగ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తో లక్నో సూపర్ జెయింట్స్ , మార్చి 25న అహ్మదాబాద్ లో గుజరాత్ తో పంజాబ్ ఆడనుంది. లీగ్ దశ ముగిశాక, ఫైనల్ కి వెళ్లే జట్లను నిర్ణయించే క్వాలిఫయర్-1, ఎలిమినేటర్ మ్యాచ్ లను ఈసారి హైదరాబాద్ లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ మైదానంలో నిర్వహిస్తున్నారు. మే20న క్వాలిఫయర్-1, తర్వాతిరోజు ఎలిమినేటర్ మ్యాచ్ లను నిర్వహిస్తారు. 23న కోల్ కతాలో క్వాలిఫయర్ -2ను నిర్వహిస్తారు. మే25న కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో ఫైనల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. చెన్నై, ముంబై చెరో ఐదు ట్రోఫీలతో లీగ్ లో అత్యంత విజయవంతమైన జట్లుగా నిలిచాయి. గతేడాది కప్పును కోల్ కతా నైట్ రైడర్స్ గెలుపొందింది. ఫైనల్లో సన్ రైజర్స్ ను ఓడించి మూడోసారి టైటిల్ ను కైవసం చేసుకుంది. ఇక 2016లో చివరిసారి కప్పు గెలిచిన సన్ రైజర్స్ హైదరాబాద్.. 2018, 2024లో రెండుసార్లు తుదిమెట్టుపై బోల్తా పడింది. దీంతో ఈసారి ఎలాగైనా కప్పు సాధించాలని పట్టుదలగా ఉంది. ఈసారి బ్యాటింగ్ ను మరింత బలంగా మార్చడంతోపాటు, బౌలింగ్ నూ పటిష్ట పరిచింది.

# రజత్ పటీదార్ ప్రతిభావంతమైన కుర్రాడు

- ఆర్‌సీబీ భవిష్యత్తు అతనే..పటీదార్‌పై కోహ్లీ ప్రశంసల జల్లు



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) నయా సారథి రజత్ పటీదార్‌పై ఆ జట్టు మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు కురిపించాడు. రజత్ పటీదార్ ప్రతిభావంతమైన కుర్రాడని కొనియాడాడు. ఆర్‌సీబీ భవిష్యత్తు అతనేనని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట ఆర్‌సీబీ.. తమ నూతన సారథిగా యువ ప్లేయర్ అయిన రజత్ పటీదార్‌ను నియమించిన విషయం తెలిసిందే.అప్‌కమింగ్ సీజన్ నేపథ్యంలో ఆర్‌సీబీ సోమవారం.. చిన్నస్వామి స్టేడియంలో అన్‌బాక్స్ ఈవెంట్ నిర్వహించింది. అప్‌కమింగ్ సీజన్‌తో పాటు టీమ్ కాంబినేషన్ గురించి కోహ్లీ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ఈ క్రమంలోనే రజత్ పటీదార్‌ను కొనియాడుతూ.. అతనికి మద్దతుగా నిలవాలని ఫ్యాన్స్‌ను కోరాడు. 'రజత్ పాటిదార్ ఓ అద్భుతమైన ఆటగాడు. అతనిపై కీలకమైన బాధ్యతలు ఉన్నాయి. ఆర్‌సీబీని విజయవంతంగా నడిపించడమే కాకుండా అభిమానుల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత ఉంది. ఈ ఫ్రాంచైజీ అతనిపై పెట్టుకున్న ఆశల్ని అతను తప్పక నెరవేరుస్తాడనే నమ్మకం ఉంది. తప్పకుండా ఆర్‌సీబీని గెలుపు బాటలో నడిపిస్తాడు. సారథిగా ఎదగడానికి కావాల్సిన అన్ని అర్హతలు, ప్రతిభ అతనిలో ఉన్నాయి.'అని విరాట్ కోహ్లీ తెలిపాడు.ఐపీఎల్ 2021లో ఆర్‌సీబీ తరఫున అరంగేట్రం చేసిన రజత్ పటీదార్.. 4 మ్యాచ్‌లు ఆడి 71 పరుగులతో తీవ్రంగా నిరాశపరిచాడు. ఈ పేలవ ప్రదర్శనతో ఆర్‌సీబీ తర్వాతి సీజన్‌కే అతన్ని వేలంలోకి వదిలేసింది. ఐపీఎల్ 2022 వేలంలో అతన్ని ఏ జట్టు కూడా కొనుగోలు చేయలేదు. దాంతో అన్‌సోల్డ్‌గా నిలిచాడు. అయితే ఐపీఎల్ 2022 సీజన్ ముంగిట ఆర్‌సీబీ తీసుకున్న అనామక ప్లేయర్ లవ్‌నీత్ సిసోడియా గాయపడటంతో అతని స్థానంలో అనూహ్యంగా రజత్ పటీదార్ జట్టులోకి వచ్చాడు. ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో మెరుగైన ప్రదర్శన చేయడంతో అతనికి ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ తుది జట్టులో చోటిచ్చింది. రూ. 20 లక్షల కనీస ధరతోనే జట్టులోకి వచ్చిన అతను ఆ సీజన్‌లో 8 మ్యాచ్‌ల్లో 55.50 సగటుతో 333 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలతో పాటు ఓ శతకం సాధించాడు. అది కూడా లక్నో సూపర్ జెయింట్స్‌తో ఎలిమినేటర్ మ్యాచ్‌లో 54 బంతుల్లో 112 పరుగులతో అజేయంగా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్ ప్లేఆఫ్స్‌లో సెంచరీ చేసిన తొలి అనామక ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాడు. ఈ సెంచరీ ఇన్నింగ్స్ పటీదార్ తలరాతను మార్చేసింది. కానీ గాయం కారణంగా తర్వాతి ఐపీఎల్ 2023 సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. అతనిపై నమ్మకం ఉంచిన ఆర్‌సీబీ అండగా నిలిచింది. ఐపీఎల్ 2024 సీజన్‌లో రీఎంట్రీ ఇచ్చిన అతను 15 మ్యాచ్‌ల్లో 5 హాఫ్ సెంచరీలతో 395 పరుగులు చేశాడు. ఈ ప్రదర్శనతో ఆర్‌సీబీ అతన్ని రూ. 11 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకుంది. గత సీజన్ వరకు జట్టును నడిపించిన ఫాఫ్ డుప్లెసిస్‌ను వదిలేయడంతో తమ సారథిగా రజత్ పటీదార్‌ను నియమించింది. గాయపడిన ఆటగాడికి రిప్లేస్‌మెంట్‌గా రూ. 20 లక్షల కనీస ధరతో జట్టులోకి వచ్చిన రజత్ పటీదార్.. మెరుగైన ప్రదర్శనతో రూ. 11 కోట్ల ధరను అందుకోవడంతో పాటు ఇప్పుడు ఏకంగా ఆర్‌సీబీ సింహాసనంపైనే కూర్చున్నాడు.


ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# వరుస సినిమాలతో స్పీడ్‌పెంచిన రితికాసింగ్



చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. విక్టరీ వెంకటేశ్ నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రితికా సింగ్. ఈ మూవీ తర్వాత అంతగా ఆఫర్స్ రాలేదు.. తెలుగులో పెద్దగా కనిపించక పోయినా తమిళ్ లో సినిమాలు చేస్తుంది. చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. ఇప్పుడు తెలుగుతోపాటు తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంటుంది. గురు సినిమా తర్వాత తర్వాత విజయ్ సేతుపతితో కలిసి ఆండవన్ కట్టలై, అలాగే రాఘవ లారెన్స్ సరసన శివలింగ సినిమాల్లో నటించింది రితిక. ఈ రెండు చిత్రాలు కూడా హిట్ గా నిలిచాయి. గురు తర్వాత నేరుగా మరే తెలుగు సినిమాలోనూ నటించలేదు రితిక. కేవలం నీవెవ్వరో అనే సినిమాలో కనిపించింది. ఇక ఈ ముద్దుగుమ్మ చివరిగా రజనీకాంత్ వెట్టయాన్ సినిమాలో నటించింది. వెట్టయాన్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. ఇందులో పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా ఆకట్టుకుంది అందాల తార. సినిమాల సంగతి పక్కన పెడితే.. రితిక సోషల్ మీడియలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ చేసే వర్కౌట్లకు అభిమానులు, నెటిజన్లు ఆశ్చర్యపోతుంటారు. అలాగే కొన్ని క్రేజీ ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటుంది ఈ వయ్యారి భామ. తాజాగా రితిక షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.



# అత్యధికంగా పన్ను చెల్లించిన బిగ్‌బీ

బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. అత్యధిక పన్ను చెల్లిస్తున్న సెలబ్రిటీగా చరిత్రకెక్కాడు. 2024-2025 సంవత్సరానికి బిగ్ బీ అమితాబ్.. సుమారు 120 కోట్ల ఆదాయ పన్ను చెల్లించారు. పన్ను చెల్లింపుల్లో ఆయన షారూక్ ఖాన్, విజయ్‌లను దాటేశారు. గత ఏడాది షారూక్ ఖాన్ 92 కోట్ల ట్యాక్స్ చెల్లించారు. అయితే ఇప్పుడు ఆ రికార్డును బాలీవుడ్ నటుడు అమితాబ్ చెరిపేశారు. 82 ఏళ్ల ఆ స్టార్ నటుడు 2024-25 సంవత్సరానికి 120 కోట్ల పన్ను కట్టారు. కల్కి 2898 ఏడీ, వెట్టియాన్ చిత్రాల్లో అమితాబ్ నటనపై ప్రశంసలు కురిశాయి. బ్రాండ్ ఎండోర్స్‌మెంట్లతోనూ బిగ్ బీ ఆర్జన రెట్టింపు అయ్యింది. కౌన్ బనేగా కరోడ్‌పతి సీజన్ 16 ద్వారా కూడా ఆయన ఆదాయం పెరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వార కూడా అమితాబ్ తన ఆదాయాన్ని పెంచుకున్నది. చిత్రాలు, టాప్ బ్రాండ్లకు ప్రమోటర్‌గా అమితాబ్ అత్యధిక స్థాయిలో ఆర్జిస్తున్నారు. అయితే 2024-25 సంవత్సరానికి ఆయన సుమారు 350 కోట్లు ఆర్జించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఫిల్మ్ ఇండస్ట్రీకి చెందిన వ్యక్తుల్లో అత్యధికంగా ఆర్జిస్తున్న ఆర్టిస్టుగా అమితాబ్ నిలిచారు. పన్ను చెల్లింపుల్లో దేశ ప్రజలకు అమితాబ్ రోల్‌మోడల్‌గా ఉంటాడని ఓ వ్యక్తి తెలిపారు. సెక్షన్ 84, కల్కి 2898 ఏడీ సీక్వెల్‌లో కూడా అమితాబ్ నటిస్తున్నాడు.

# పల్లెటూరి వాతావరణంలో చిరంజీవి కొత్త చిత్రం



మెగాస్టార్ చిరంజీవితో దర్శకుడు అనిల్ రావిపూడి కొత్త ప్రాజెక్టుకు సంబంధించిన చిత్ర నిర్మాణం జూన్ మొదటి వారంలో ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టు ప్రత్యేకత ఏమిటంటే .. చాలా ఏళ్ల తర్వాత పల్లెటూరి అందాల నడుమ ఈ చిత్ర నిర్మాణం చేయనున్నారు. ఈ సినిమాను సంక్రాంతి సీజన్‌కు విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో వినోదానికి ఏ మాత్రం కొదవ ఉండబోదని ఇప్పటికే నిర్మాణ సంస్థ వెల్లడించింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా అదితి రావు హైదరీ నటించనున్నారని వార్తలు వినబడుతున్నాయి. అయితే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన త్వరలో రానుంది. 'సంక్రాంతికి వస్తున్నాం' తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన కాంబో అయిన సంగీత దర్శకులు భీమ్స్, రమణ గోగుల ఈ మూవీకి పని చేయనున్నారని అంటున్నారు. ఇటీవలే నిర్మాణ సంస్థ సింహాద్రి అప్పన్నను దర్శించుకుని ఈ చిత్రానికి సంబంధించి స్క్రిప్ట్ కు పూజలు చేయించారు. ఇప్పటి వరకూ రంగు రంగుల సెట్టింగ్‌లు, హైటెక్ హంగులతో చిత్ర నిర్మాణాలు స్టూడియోలలోనే చేయగా, ఇప్పుడు గతంలో మాదిరి పల్లెటూరి అందాల నడుమ చిత్ర నిర్మాణం చేయనున్నారు. మెగాస్టార్ చిరంజీవి గతంలో విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో ఊరికి ఇచ్చిన మాట, పల్లెటూరి మోసగాడు, శివుడు శివుడు శివుడు, ఖైదీ, అల్లుడా మజాకా, ఆపద్బాంధవుడు, ఇంద్ర, సింహపురి సింహం వంటి మూవీలు చేశారు. ఈ సినిమాలు చిరు అభిమానులను విశేషంగా అలరించాయి. ఈ మూవీలు కేవలం వినోదమే కాకుండా పల్లెటూరి సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానాన్ని చక్కగా ఆవిష్కరించి ఆకట్టుకున్నాయి.

# విష్ణుప్రియ, టేస్టీతేజకు నోటీసులు



బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో పంజాగుట్ట పోలీసులు విచారణను వేగవంతం చేశారు. యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోటు చేస్తున్న టీవీ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సహా మంది పోలీసులు సోమవారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు యాంకర్, బిగ్‌బాస్ ఫేమ్ విష్ణుప్రియ, యూట్యూబర్, కమెడియన్ టేస్టీ తేజకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో ఆదేశించారు. విచారణ తర్వాత మరికొందరికి సైతం విచారణకు రావాలని నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్‌ని ప్రమోట్ చేసిన ఇతర వ్యక్తులపై సైతం పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్స్, టీవీ నటుల్లో పలువురిపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. యాంకర్లు విష్ణుప్రియ, శ్యామల, హర్షసాయి, ఇమ్రాన్ ఖాన్, టేస్టీ తేజ, కిరణ్ గౌడ్, రీతూ చౌదరి, సుప్రీత, సుధీర్, అజయ్, సన్నీ యాదవ్ పలువురిపై పలు సెక్షన్లతో పాటు యాక్టుల కింద కేసులు నమోదు చేశారు. ఇప్పటికే సేకరించిన యాప్స్ లింక్స్ ఆధారంగా పోలీసులు నోటీసులు జారీ చేస్తున్నట్లు సమాచారం.

# షారుఖ్‌ఖాన్‌తో సుకుమార్ సినిమా?



పుష్ప ది రూల్ సినిమాతో నేషన్ వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు సుకుమార్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం సుకుమార్ ఎవరితో సినిమా చేయబోతున్నాడా అని మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ సినీ వర్గాల ప్రకారం సుకుమార్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ రామ్ చరణ్‌తో '17' చేస్తాడని అంటుండగా.. మరోవైపు 'పుష్ప 3' కథ రాసే పనిలో ఉన్నడని టాక్ వినిపిస్తుంది. ఇదిలావుంటే.. ఈ రెండు కాకుండా మరో క్రేజీ పాన్ ఇండియా కాంబో తెరమీదకు వచ్చింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్, దర్శకుడు సుకుమార్ కలిసి ఒక ప్రాజెక్ట్ చేయబోతున్నారని ప్రస్తుతం వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం చేతులు కలపబోతున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే సుకుమార్ పేరు బాలీవుడ్‌లో మారుమోగడం ఖాయం. రూరల్ విలేజ్ బ్యాక్‌డ్రాప్ కథతో ఈ సినిమా రాబోతుండగా.. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాలో షారుఖ్ ఖాన్‌ను విలన్ పాత్రలో చూపించే ఆలోచనలో సుకుమార్ ఉన్నట్లు సమాచారం. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఎంఎస్ ధోనితో యాడ్‌ను తీసిన సందీప్‌రెడ్డి.




ఇండియన్ స్టార్ క్రికెటర్ ఎంఎస్ ధోని యానిమల్ సినిమాలో నటించాడు. ధోని ఏంటి యానిమల్ సినిమా ఏంటి అనుకుంటున్నారా విషయం ఉందండి. ప్రముఖ ఎలక్ట్రిక్ సైకిల్ బ్రాండ్ ఈమోటోరాడ్. తన కంపెనీ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంఎస్ ధోనిని నియమించుకున్న విషయం తెలిసిందే. ఎలక్ట్రిక్ సైకిల్ బ్రాండ్ ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ధోనీతో కలిసి ఒక యాడ్‌ను విడుదల చేసింది ఈ కంపెనీ. ఇందులో యానిమల్ సినిమాలో ఎంఎస్ ధోని నటిస్తే ఎలా ఉంటుందో అచ్చుగుద్దినట్లు ఫన్నీగా దింపారు దర్శకుడు సందీప్ రెడ్డి. ఎంఎస్ ధోని యానిమల్ సినిమాలో రణ్‌విజయ్ సింగ్(యానిమల్ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ పాత్ర పేరు)లా కనిపించడం.. ఇంటర్వెల్‌కి ముందు బ్లూ కోట్ లో బ్లాక్ కలర్ కార్ నుంచి దిగే సీన్, సినిమా ప్రారంభంలో హీరోయిన్ ఇంటికి హీరో వెళ్లే సీన్, క్లైమాక్స్ లో సైగ చేసి చూపించే సీన్. ఇలా రణ్‌బీర్ చేసే ప్రతి సీన్‌ని ధోనితో చేయించాడు సందీప్. ఫుల్ ఫన్ ఎంటర్‌టైనర్‌గా ఉన్న ఈ స్పూఫ్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# అలాంటి పాత్ర ఇప్పుడొస్తే ఇంకా బాగా చేస్తా!



అర్జున్ రెడ్డి సినిమాతో హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది షాలినీ పాండే. మొదటి సినిమాతోనే సూపర్ హిట్ ను అందుకున్న షాలినీ, ఆ తర్వాత పలు అవకాశాలను అందుకుని తమిళ, హిందీ భాషల్లో సినిమాలు చేసింది. తాజాగా షాలినీ ఓ ఇంటర్వ్యూలో పాల్గొని పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది.అర్జున్ రెడ్డి సినిమాలో ప్రీతి పాత్ర తో ప్రతీ ఒక్కరినీ మెప్పించింది షాలినీ. అయితే అర్జున్ రెడ్డి రిలీజ్ టైమ్ లో ఆ సినిమాలోని హీరో హీరోయిన్ల పాత్రలను కొందరు కామెంట్ చేశారు. హీరోయిన్ క్యారెక్టర్ చాలా వీక్ గా ఉందని అన్నారు. తాజాగా షాలినీకి ఈ విషయమై ఓ ప్రశ్న ఎదురైంది. ప్రీతి తరహా పాత్ర ఇప్పుడొస్తే యాక్సెప్ట్ చేస్తారా అని అడిగారు.ఆ ప్రశ్నకు షాలినీ ఆసక్తికర సమాధానమిచ్చింది. ప్రీతి పాత్రను తను కెరీర్ స్టార్టింగ్ లో చేశానని, ఇప్పుడు దాని గురించి ఆలోచిస్తే ఎంతో ఇన్నోసెంట్ గా అనిపిస్తుందని, సినిమాలో తన క్యారెక్టర్ ను మరింత బలంగా చేయొచ్చుమో అనిపిస్తుందని ఇప్పుడు అలాంటి పాత్ర వస్తే నో చెప్పను కానీ ఆ పాత్రపై మరింత అవగాహన పెంచుకుని నటిస్తానంటోంది షాలినీ.అప్పుడు యాక్టింగ్ కొత్త కాబట్టి ప్రీతి పాత్రను గొప్పగా చేయలేకపోయానని, ప్రస్తుతం నటనలో పరిణీతి చెందాను కాబట్టి ఆ పాత్రను మరింత మెచ్యూర్డ్ గా చేయగలనని చెప్తోన్న షాలినీ, ఇప్పుడలాంటి క్యారెక్టర్ వస్తే డైరెక్టర్ తో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకుని ఆ పాత్రలో నటిస్తానంటోంది. డబ్బా కార్టెల్ సిరీస్‌లో ఎంతో బలమైన మహిళ పాత్రలో కనిపించిన షాలినీ అందులో రాజీ అనే పాత్రలో నటించింది. క్రైమ్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ సిరీస్ లో జ్యోతిక, షబానా అజ్మీ కీలక పాత్రల్లో నటించగా, ఈ సిరీస్ నెట్‌ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోంది.